# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

ఆదివారం 16 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## చమర్తికి ఘనస్వాగతం పలికిన అర్.జే.వెంకటేష్

**- పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని నేతలకు దిశానిర్దేశం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లిలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యాలయానికి శనివారం విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రాజుకి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్.జె.వెంకటేష్,రాటకొండ మధుబాబు,గండికోట గణేష్,దేవరింటి శ్రీనివాసులు,సుబ్రహ్మణ్యం రెడ్డి, గగన్, ప్రణవ్ రాయల్,మేకల రెడ్డి శేఖర్,అరుణ్ తేజలు శనివారం స్వాగతం పలికారు.అలాగే శాలువా, పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మదనపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,పార్టీని బలోపేతం చేయడంలో పరస్పరం సమన్వయం చేసుకొని కలసి పనిచేయాలని జిల్లా అధ్యక్షులు నాయకులకు దిశానిర్దేశం చేయడం జరిగింది.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కడప సిటీ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వర్ణ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కడప వన్ టౌన్ సర్కిల్ నందు శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుల, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడుతూ కడప నగరంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత నగల ప్రజానీకం పై ఉందన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతివారం రెండు రోజులు నగరంలోని ప్రతి డివిజన్ తిరుగుతూ స్వచ్ఛ కడపను చేసుకోవాలని ప్రజల్ని కోరడం జరిగింది, తడి చెత్త పొడి చెత్త హానికర చెత్తను ఏ విధంగా వేరు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. శానిటేషన్ సిబ్బంది మున్సిపల్ కార్మికులు సమన్వయ సహకారంతో కడప నగర నీ పరిశుభ్రంగా ఉంచాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో పాటు టిడిపి కార్పొరేటర్ జియావుద్దీన్, కార్పొరేషన్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానాలో సర్కస్



-వీల్ చైర్లు రోగులను తరలించడానికా.. చెత్తను తరలించడానికా

- డాక్టర్ల కార్లు శుభ్రం చేసే పనిలో ఆసుపత్రి సిబ్బంది
- ఒకే చోట ఎక్స్ రే, క్యాజువాలిటి, ఇంజెక్షన్లు వేయడం
- డెలివరి బ్లాక్ ప్రారంభం ఎప్పుడో - కంటి డాక్టరు లేక రోగుల ఆగచాట్లు
- గైనకాలజిస్టు డాక్టరు విధులకు రాకున్నా చర్యలు శూన్యం
- ఆసుపత్రి పాలన పట్టించుకోని సూపరింటిండెంట్
- ఆసుపత్రిపై మంత్రి దృష్టి సారించాలని విజ్ఞప్తులు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గుర్రం స్వారీ చేసే వ్యక్తి సరిగా స్వారీ చేయకపోతే గుర్రం ఇష్టం వచ్చినట్లు వెళుతుంది. అదే విధంగా పరిపా లన చేసే వ్యక్తి సరిగా పరిపాలన చేయకపోతే అధికారులు కానీ, సిబ్బంది కానీ ఇష్టం వచ్చినట్లు పనిచేస్తారు. ఇలాంటి సంఘటన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్నది. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని పలువురు చర్చించు కుంటున్నారు. ఆసుపత్రికి ప్రతి రోజు

మిగతా 2లో



## రేవూరి వేణుగోపాల్‌కు నామినేటెడ్ పదవి కేటాయించాలి

**-మాల మహానాడు ఐక్యవేదిక నాయకులు విజ్ఞప్తి**

**రాజంపేట, మేజర్ న్యూస్:** సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో అన్న.. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల వారి అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. అయితే తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కేటాయిస్తామని పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ యువతకు పిలుపునిచ్చారు. ఇటువంటి నేపథ్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ కేంద్రంలోని నందలూరు మండలానికి చెందిన యువ నాయకుడు రేవూరి వేణుగోపాల్ విద్యార్థి సంఘం నాయకుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ వరకు అంచెలంచలు ఎదిగి ఎన్నో ఆటుపోట్లను, కేసులను ఎదుర్కొన్న నాయకుడు రేవూరి వేణుగోపాల్ అన్నారు. అటువంటి యువ నాయకుడికి నామినేటెడ్ పదవి కేటాయించాలని మాల మహానాడు ఐక్యవేదిక తరపున తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గారిని, నారా లోకేష్ గారిని, రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసులు గార్లను కోరడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి నిబద్ధత ఉన్న నాయకులను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తే ప్రభుత్వం మీద పార్టీ మీద నమ్మకం ఉంటుందన్నారు ఎన్ని ఆటుపోట్లు వచ్చినా కూడా పార్టీ మారకుండా ఒకే పార్టీని నమ్ముకొని అనేక కేసులు పెట్టించుకుని నందలూరు పోలీస్ స్టేషన్లో అక్రమంగా రేవూరి వేణుగోపాల్ మీద రౌడీ సీటు కూడా ఓపెన్ చేసిన భయపడకుండా పార్టీ కోసం నిస్వార్థకంగా పనిచేసిన వేణుగోపాల్‌కు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరుతున్నామన్నారు.





## నియోజకవర్గం టీడీపీలో ఎలాంటి విభేదాలు లేవు

**- త్వరలోనే విస్తృతస్థాయి సమావేశంతో ఐక్యతను చాటిచెబుతాం**

**- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతిఒక్కరికి ప్రాధాన్యతనిస్తాం**

**- అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు వెల్లడి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ అరాచకాలను జీర్ణించుకోలేని ప్రజలు సునామీల కూటమి ప్రభుత్వానికి అధికారం ఇవ్వడం జరిగిందని అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సమర్థి జగన్ మోహన్ రాజు అన్నారు.శనివారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశయాల కనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసే క్రమంలో సామాజిక న్యాయం చేసే విధంగా జరిగిన మార్పులలో

మిగతా 2లో

## రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**కడప మేజర్ న్యూస్ :** రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా, జవాబుదారి తనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్ లో పులివెందుల, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, వీఆర్వో,మండల సర్వేయర్ల తో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రెవిన్యూ సేవలలోవేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు.

మిగతా 2లో



# పీలేరు రోడ్లకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఎంపీ మిథున్ రెడ్డి.



**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో రోడ్ల నిర్మాణంలో అన్నమయ్య జిల్లా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పీలేరుకు మంచి గుర్తింపు తెచ్చారు. గతంలో పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన ఎంపీలు ఎందరో వచ్చారు వారందరూ ఎంపీ నిధులతో ఆర్టీసీ రోడ్ల ప్రక్కలో బస్సు షెల్టర్లు గ్రామీణ ప్రాంతాలలో చిన్న రోడ్లు నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులు చేయించారు. అయితే మిథున్ రెడ్డి 2014 నుండి వరుసగా మూడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 నుండి 2024 వరకు ఐదు సంవత్సరాల పాలనలో రాజంపేట రైల్వే కోడూరు రాయచోటి తంబళ్లపల్లి మదనపల్లి పీలేరు పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎంపీ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో లక్షల కోట్లతో సీసీ రోడ్లు ప్రభుత్వ పాఠశాలల భవన నిర్మాణాలు చేయించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మదనపల్లి నుండి తిరుపతి వరకు సుమారు 120 కిలోమీటర్ల పొడవుతో నాలుగు రోడ్ల నిర్మాణానికి 71 పరిధిలో 1852 కోట్ల రూపాయలతో కేంద్ర మంత్రి నితిన్ గట్కరితో సంప్రదించి నిధులను మంజూరు చేయించారు. అప్పట్లో రాష్ట్రస్థాయిలో 21 మంది ఎంపీలు ఉన్న వారు వారి ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించికపోవడం గమనార్హం. గత రెండు సంవత్సరాలుగా రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. రాష్ట్రంలోని తొలిసారి ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసిన ఘనత మిథున్ రెడ్డికే దక్కింది. సుమారు లక్ష ఇండ్ల జాగాలను పార్టీలకతీతంగా ఇప్పించారు. నాలుగు రోడ్ల నిర్మాణాలు పూర్తి అయితే పట్టణంలో వాహనాల రద్దీ చాలావరకు తగ్గుతుంది.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**కేవి పల్లి మేజర్ న్యూస్:** గ్యారంపల్లి గ్రామపంచాయతీ నందు జడ్పీహెచ్ ఎస్ స్కూల్ నుండి విద్యార్థులు, కార్మికులు, ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారి సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి గుడి రెడ్డి ప్రసాద్ మరియు సచివాలయ సిబ్బంది, అందరూ కలిసి ర్యాలీగా కొత్తపల్లె లోని ప్రాథమిక పాఠశాల వరకు వచ్చి అక్కడ మానవహారం చేసి, స్వచ్ఛంద ప్రతిజ్ఞను అందరూ కలిసికట్టుగా గ్యారంపల్లె గ్రామపంచాయతీని స్వచ్ఛ గ్రామపంచాయతీగా చేయుటకు ప్రతిజ్ఞ చేసి తదుపరి అక్కడినుండి వివిధ ప్రదేశాలలోని చెత్తకుప్పలను టీములుగా వెళ్లి ఆ చెత్తకుప్పలను తొలగించడం జరిగినది. పంచాయతీ సెక్రెటరీ రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ స్కూల్ ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ సెక్రెటరీ సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా తంబళ్లపల్లె మండల మీట్



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సర్వసభ్య సమావేశాలు జరగకుండా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఆరు మండలాలలో వైకాపా దౌర్జన్యంగా గత స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీలను దౌర్జన్యంగా బెదిరించి ఏకగ్రీవం చేసుకున్నారని అధికార టిడిపి నాయకులు మండల మీట్ లను అడ్డుకుంటూ వస్తున్నారు. తంబళ్లపల్లె మండలంలో అభివృద్ధి కుంటుపడి వచ్చిన నిధులు వృధా కాకూడదని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఇరువర్గాలతో చర్చించి మండలమీట్ సవ్యంగా జరగడానికి తన చాణక్యం ప్రదర్శించడంలో సఫలమయ్యాడు. శనివారం వైకాపాకు చెందిన 11 మంది ఎంపీటీసీలు, టిడిపి, జనసేనకు చెందిన ఏడు మంది కమిటీ సభ్యులతో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి అంతా తానై మండల సర్వసభ్య సమావేశం సాఫీగా జరిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనసూయ, ఉపాధ్యక్షులు శ్యామలమ్మ, కరీం టిడిపి కమిటీ సభ్యులు రెడ్డప్ప రెడ్డి, బేరి శ్రీనివాసులు, తులసీధర్ నాయుడు, ఉత్తమ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, బి ఎమ్ ఆర్, జనసేన పార్టీ నుండి ఎద్దుల నరసింహులు మండలంలోని గ్రామాలలో తాగునీటి సమస్యలు, ఇతరత్రా సమస్యలపై అధికారుల దృష్టికి తేగా ఎంపీడీవో సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను పరిష్కారానికి అందరి సహకారంతో కృషి చేస్తామని చెప్పారు. మండల మీట్లో మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల మీట్ కు పలు కీలక శాఖ అధికారులు గైర్హాజరయ్యారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులకు బట్టల పంపిణీ చేసిన సంభావు

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట కోడూరు నియోజకవర్గం చెందిన కుష్టు వ్యాధిగ్రస్తులకు శనివారం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంభావు వెంకటరమణ బట్టలు పంపిణీ చేశారు. దే సందర్భంగా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని దాదాపు 100 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు వారి కుటుంబ సభ్యులకు చీర జాకెట్ పంచే మొదలు వస్త్రాలను పంచిపెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధితో దుర్భర జీవితం గడుపుతూ కొంత సమాజానికి దూరంగా నివసిస్తున్న వీరికి వీరికి బట్టలు పంపిణీ చేయడం తమకు దొరికిన అదృష్టంగా భావిస్తున్నామని మానవసేవే మాధవ సేవగా అందరూ సమాజ సేవ చేయాలని లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రస్తుత అధ్యక్షుడు నరసింహ రాజు అన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నాగేశ్వర రాజు డాక్టర్ అనిల్ కుమార్ డాక్టర్లు సౌజన్య అశ్విని చంద్ర శుభశ్రీ లక్ష్మీ ప్రసన్న రాజంపేట లెప్రసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దాత లైన్స్ క్లబ్ రీజన్ చైర్మన్ సంబాబు వెంకటరమణకు డాక్టర్లు సాలువతో ఘనంగా సత్కరించారు.



# రెవిన్యూ అధికారుల్లు పనితీరు మెరుగుపరచుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)** ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారిగా క్రోడీకరించుకోవాలని సూచించారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందని, అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత అని తెలియజేశారు. వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని అర్జీలను నాణ్యతగా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య,జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, పులివెందుల, ల్యాండ్స్ సర్వే ఎడి మురళీకృష్ణ,జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు,డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు,వీఆర్వో లు,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గం టీడీపీలో ఎలాంటి విభేదాలు లేవు

**(మొదటి పేజీ తరువాయి)** సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ప్రజలు మద్దతునిచ్చి గెలిపించడం జరిగిందని గుర్తుచేశారు. పార్టీలో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత నాయకులు,కార్యకర్తలు,శ్రేణులపై ఉందని శ్రేణులపైన ఉందని హితవు పలికారు. మదనపల్లి నియోజకవర్గంలో కార్యకర్తలకు నాయకులకు మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. భవిష్యత్తులోనూ విభేదాలు రాకుండా పార్టీ అధిష్టానం దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఓవైపు కూటమి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చుతూనే వైసీపీ దురాగతాలను అంతుతేల్చడానికే ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించడం కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యమని,అదేక్రమంలో వైసిపి ఆగడాలను అడ్డుకట్టు వేసి బాధితులకు న్యాయం చేయడమే తమ ఎజెండా అన్నారు. రానున్న వారం రోజుల్లోనే పార్టీ అంతా ఏకతాటిపై ఉందని చాటడానికి పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. అంతేకాకుండా మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఏమేమి చేయబోతుందో స్పష్టంగా ప్రకటిస్తూనే వైసిపి ఆగడాలను ప్రజల్లో ఎండగటానికి సంసిద్ధం అవుతున్నట్లు చెప్పారు. రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఇటీవల నియోజకవర్గంలో నాయకులు మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగిన సంఘటనలు దురదృష్టకరమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని పూర్తిస్థాయిలో సమాయత్తం చేసే దిశగా అందరినీ కలుపుకొని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,మండల అధ్యక్షులు శ్రీనివాసులు,పార్టీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు,తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు,మేకల రెడ్డిశేఖర్,దేవరింటి శ్రీనివాసులు,సుబ్రమణ్యం రెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి,నాదెండ్ల అరుణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ అందరికీ స్ఫూర్తిదాయకం

## -మెడికల్ ఆఫీసర్ తేజస్వి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచి పారిశుధ్యం మెరుగుతో సంపూర్ణ ఆరోగ్యం పొందాలని సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో భాగంగా ఆసుపత్రి ఆవరణం లో




ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఆవరణంలోని పిచ్చి మొక్కలు తొలగించడం, రకరకాల పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు ప్రతి ఒక్కరు పరిసరాలు , వ్యక్తిగత శుభ్రత పాటించి, ఆరోగ్య సూత్రాలు పాటించి సంపూర్ణ ఆరోగ్యం తో జీవించాలని సూచించారు. ఈ విషయమై స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ నిర్వహణ పై ఆసుపత్రి సిబ్బంది మానవహారం నిర్వహించి ప్రభుత్వ ప్రమాణ పత్రం చదివి ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ గ్లోరీ, చంద్రమోహన్, బాలాజీ, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# సర్కారు దవాఖానాలో సర్కస్

**(మొదటి పేజీ తరువాయి)** వివిధ ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. ఈ ఆసు పత్రిలో సుమారు 23 వైద్యులు పనిచేస్తున్నారు. డాక్టర్లు సమయానికి వచ్చి హాజరు నమోదు చేసుకుని తర్వాత ఎక్కడ ఉంటారో ఎక్కడికి పోతారో వారికే తెలియాలి. ఈ విషయంలో సూప రింటిండెంట్ పట్టించుకోవడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. ముఖ్యంగా సూపరింటిండెంట్ స్థానికంగా నివాసం లేకపోవడం వల్ల ఈ పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని చెప్పవచ్చును. ఇకపోతే వైద్యులు రోగులను పరీక్షించి కొన్ని రకాల రక్త పరీక్షలు చేయించుకోవాలని ల్యాబ్ కు పంపుతారు. అక్కడ ల్యాబ్ టెక్నిషియన్లు కొన్ని పరీక్షలు ఇక్కడ ఉన్నాయి మరికొన్ని పరీక్షలు ప్రైవేటుగా చేయించుకోవాలని చెబుతారు. మీరు డబ్బులు ఇస్తే మా సిబ్బంది ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లి చేయించుకొని వస్తారని చెప్తున్నారని సమాచారం. గైనకాలజిస్టు డాక్టరు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గత 7 నెలల నుంచి విధులకు రాకున్నా సూపరింటిండెంట్ చర్యలు మాత్రం శూన్యం అని చెప్ప వచ్చును. కంటి డాక్టరు డిప్యూటేషన్ పై కడపకు వెళ్లడంతో ఆసుపత్రిలో రోగులు కంటి వైద్యులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా మరో ఇరువురు డాక్టర్లు కూడా దీర్ఘ కాలంగా సెలవులో ఉన్నట్లు తెలిసింది. ఉన్న 23 మంది డాక్టర్లలో సుమారు నలుగురు డాక్టర్లు విధులకు రాకుంటే రోగులకు సరైన వైద్యం అందుతుందా అని పలువురు మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్యుల కార్లను ఆసుపత్రి సిబ్బంది డ్యూటీలను వదిలేసి శుభ్రం చేస్తున్నా ఆసుపత్రి సూపరింటిండెంట్ పట్టించుకోవడం లేదంటే పరిపాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చును.

### ఒకే చోట ఎక్సరే, క్యాజువాలిటీ, ఇంజెక్షన్లు వేయడం

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే చోట ఎక్సరే, క్యాజువాలిటీ, రోగులకు ఇంజెక్షన్లు ఇస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల రోగులకు ప్రమాదం వాటిల్లే పరిస్థితులు లేకపోలేదు. ఈ విషయంలో పరిపాలన అధికార ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఎవైనా ప్రమాదాలకు గురైన వారిని క్యాజువాలిటీకి తీసుకుని వచ్చి వైద్యం చేస్తారు. అక్కడే ఇంజెక్షన్లు వేయించు కోవడానికి స్త్రీ, పురుష రోగులు ఉంటారు. పక్కనే ఎక్సరే తీస్తుంటారు. ప్రమాద బాధితులు రక్తం కార్చుకుంటూ రావడంతో ఇంజెక్షన్లు వేయించుకునే రోగులు అవి చూసి భయపడుతున్నారు. ఈ విషయం డాక్టర్లకు ఎన్ని సార్లు తెలిపినా పట్టించుకోవడం లేదు.

### డాక్టర్ల కార్లు శుభ్రం చేసే పనిలో సిబ్బంది

ఏ ప్రభుత్వ విభాగంలో అయిన ఎవ్వరి విధులు వారి నిర్వ హిస్తుంటారు. కానీ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం సిబ్బంది మాత్రం డాక్టర్ల కార్లను శుభ్రంచేస్తుంటారు. అలా చేయకపోతే ఎవ్వరికి ఫిర్యాదు చేస్తారో అని సిబ్బందికి భయం. ఆసుపత్రిలోని డాక్టర్లలో కొందరు ఏదో ఒక విధంగా కాంట్రాక్టు ఉద్యోగులను, క్రింది స్థాయి సిబ్బందిని ఉపయోగించు కుంటున్నారు. అసలే ఆసుపత్రిలో సిబ్బంది లేక అవస్థలు పడుతున్న తరుణంలో ఉన్న సిబ్బందిని ఈ విధంగా డాక్టర్లు సొంత పనులకు ఉపయోగించుకుంటే ఆసుపత్రి పరి పాలన ఏవిధంగా ఉంటుందో అర్థంచేసుకోవచ్చును. ఈవిధంగా సి బ్బందిచేత డాక్టర్లు సొంతపనులు చేయించుకుంటున్న విషయం ఆసుపత్రి సూపరింటిండెంట్‌కు తెలియదాఅని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### వీల్ చైర్లు రోగులను తరలించడానికా.. చెత్తను తరలించడానికా...

సాధారణంగా నడవలేని స్థితిలో ఉన్న రోగులను, డయాలసిస్ రోగులను ఆసుపత్రిలోనికి తీసుకునే వెళ్లేందుకు వీల్ చైర్లు ఉపయోగిస్తారు. కానీ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం చెత్తను బయట పారవేసేందుకు వీల్ చైర్లను ఉపయోగిస్తున్నారు. అదే విధంగా హెచ్ఐవి విభాగంలో ఉన్న చెత్తను కూడా ఈ వీల్ చైర్లలో తీసుకుని వెళ్లుతుంటారు. దీని వల్ల ఎవ్వరైనా రోగులు ఈ వీల్ చైరులో కూర్చుంటే రోగాలు సోకవా అని పలువుర రోగులు బహిరంగంగా సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు.

### ఆసుపత్రి పరిపాలనపై మంత్రి దృష్టి సారించాలని పలు విజ్ఞప్తులు..

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని వస్తున్న ఫుకార్ల దరిమిల రాష్ట్ర రవాణా య వజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టి సారించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆసుపత్రిలో ఏమి జరిగినా కూడా సూపరింటిండెంట్ పట్టించుకోవడం లేదని విమర్శలు భారీగా విన వస్తున్నాయి. కొంత మంది రాజకీయ నాయకుల అండ దండలు ఈయనకు ఉండటంతో నన్ను ఎవ్వరు ఏమి చేసుకోలేరు అనే ధీమాతో ఉన్నట్లు పలువురు అంటున్నారు. ఇప్పటికైనా మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆసుపత్రిలో ఏమి జరుగుతున్నదో విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కులం కూడు పెట్టదు మతం, మంచి నీళ్లు ఇవ్వదు



సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** గుణం లేని వాడు కులం గొడుగు పడతాడు ,మానవత్వం లేని వాడు మతం ముసుగువేస్తాడు, పసలేనివాడు ప్రాంతం ఉసేత్తుతాడుజనులంతా ఒక కుటుంబం, జగమంత ఒక నిలయం అని గుర్రం జాషువా అన్నారు. కులం ఉంది, కూడు తప్ప, గతం ఉంది, గూడు తప్ప, మతం ఉంది,మానవత్వం తప్ప, మనిషికి కూడు పెట్టని ఇవన్నీ ఎవరికీ గొప్ప, ఆకలికి కులం లేదు, చావుకు మతం లేదు, మనుషులంతా ఒక్కటే అని ఎన్టీఆర్ అన్నారు.సమాజంలో అనాదిగా రకరకాల వివక్షలు కొనసాగుతున్నాయి. మనుషులందరూ జన్మతః సమానమే అయినప్పటికీ కుల, మత, ప్రాంత, లింగ బేధాలతో సరైన గుర్తింపు లేకుండా వివక్షకు గురవుతున్నారు. ఈ వివక్షను తొలగించడానికి ప్రభుత్వాలు ప్రయత్నిం చడంతో పాటు ప్రజల ఆలోచనా విధానంలోనూ మార్పు తీసుకురావాలి. వివక్షను గుమ్మం నుంచి వెళ్ళగొడితే, అది కిటికీలో నుంచి మళ్ళీ ప్రవేశిస్తుం దని అంటారు ఫ్రెడ్రిక్ ద గ్రేట్, ప్రష్యా రాజు. వివక్షకు గురైన వ్యక్తులు, సంఘాలు, సమాజాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది మానవ హక్కులను ఉల్లంఘిస్తుంది, విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగ అవకాశాలను పొందేందుకు అడ్డంకులు సృష్టిస్తుంది. పేదరికం, అసమానతలను శాశ్వతం చేస్తుంది. సమ్మిళిత సమాజాన్ని నిర్మిం చడానికి మొదటి అడుగు వివక్షను గుర్తించడం, పరిష్కరిం చడం కిరణ్ బేడీ అన్నారు.మత వివక్ష ,ప్రపం చంలోని మతాలన్నీ పురుషాధిక్యత కలిగినవే. మత గ్రంథాలన్నీ దాదాపు పురుషులు రాసినవే. మత గ్రంథాలన్నింట పురుష పెత్తనమే కొనసాగింది. మనువు స్త్రీని అస్పృశ్యురాలిగా చిత్రించాడు. సమాజంలో బానిస వ్యవస్థను రూపొందించటానికి అస్పృశ్యతను సమాజంపై రుద్దాడు. కన్నతల్లినే అస్పృశ్యురాలిగా చూసిన పితృస్వామ్య వ్యవస్థ కర్కశ రూపాన్ని మనం అవగాహన చేసుకుంటే కానీ హిందూ సమాజపు పునాదులు మనకు అవగతం కావు. ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి, యినుప గజ్జెల తల్లి జీవనము సేయు గసరి బుసగొట్టు నాతని గాలిసోక నాల్గు పడగల హైందవ నాగరాజు అని హిందుత్వాన్ని తీవ్ర ధ్వనితో నిరసించాడు జాషువా. ఇస్లాం మతం, క్రైస్తవ మతం కూడా హిందూ భావజాలంతో నిండిపోయాయి. ఇస్లాం మతంలో హిందూ మత భావనలతో పాటు అభద్రతతో కూడిన అనేక మూఢ నమ్మకాలు ఉన్నాయి. ముస్లిం మత ఆచారాలు అంతర్గతంగా స్త్రీని అణచి వేస్తున్నాయి. క్రైస్తవ మతంలో అయితే కులం అలాగే ఉంది. ఏ మతానికీ స్త్రీని అణగదొక్కే హక్కు లేదు. రాజ్యాంగమే దేశంలోని ప్రజలందరికీ గీటురాయి. రాజ్యాంగంలోని హక్కులకు మత వివక్ష లేదు, లింగ బేధం లేదు. ఇటీవల కాలంలో హిందూత్వ వాదం మరింత పెచ్చరిల్లిపోతోంది. మైనారిటీ మతస్తుల పట్ల వివక్ష పూరిత దాడులకు తెగబడుతోంది.సమాజంలో అనాదిగా రకరకాల వివక్షలు కొనసాగుతున్నాయి. మనుషులందరూ జన్మతః సమానమే అయినప్పటికీ కుల, మత, ప్రాంత, లింగ బేధాలతో సరైన గుర్తింపు లేకుండా వివక్షకు గురవుతున్నారు. 'కుల వ్యవస్థ హిందూ సమాజంలోని పెద్ద రుగ్మత. అది ఆర్థికాభివృద్ధికి అవరోధంగా వుంది. అణగారిన కులాల ఉన్నతికి అడ్డుగోడగా వుంది. సామాజిక అభివృద్ధిలోను, సామాజిక విస్తృతిలోను కులం వాడల్లో జీవిస్తున్న వారిని ఎదగకుండా చేస్తోందని అంబేద్కర్ అన్నారు. ఈ వివక్షను తొలగించడానికి ప్రభుత్వాలు ప్రయత్నించడంతోపాటు.. ప్రజల ఆలోచనా విధానం లోనూ మార్పు తీసుకురావాలి. ఈ వివక్షల్లో ప్రాంతాల వారీగా వాటి తీవ్రతలో కొంత తేడా వున్నప్పటికీ.. వివక్షలైతే కొనసాగు తున్నాయి. ఈ వివక్ష లింగ, కుల, మత, వర్ణ వివక్ష వంటివి అనేక రూపాల్లో కొనసాగుతున్నాయి. నిమ్న జాతుల కన్నీటి నీరదములు పిడుగులై దేశమును కాల్చివేయునని అని హెచ్చరించాడు. గర్జించాడు, శాసించాడు, చాతుర్వర్ణ వ్యవస్థను గుర్రం జాషువా నిలదీశారు.

## పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

– తట్టివారిపల్లి గ్రామకార్యదర్శి రవి వెల్లడి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని తట్టివారిపల్లి గ్రామ కార్యదర్శి రవి తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నేడు తట్టివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు కలిసి ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి వద్ద నుండిపరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం అలవాటు చేసుకోవాలని,ప్రతి ఒక్కరూ రోజుకు కొంత సమయాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచల న్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. పొడిచెత్త, తడిచెత్త ప్రాధాన్యతను గురించి అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థుల చేత స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ప్రశాంత్ కుమార్,మహిళా పోలీస్ శ్రావణి కుమారి,తట్టివారి పల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు షామీర్ భాష,వార్డు మెంబర్ లక్ష్మీనారాయణ,తెలుగుదేశంపార్టీనాయకులుగుర్రప్ప నాయుడు,నాగరాజ,భాస్కర,ఉపాధ్యాయ సంఘ నాయకులుమధుసూదన,ప్రధానోపాధ్యాయుల జనార్ధన, ఉపాధ్యాయులు అమరనాథ్, కాశీనాథ్, ఈశ్వర నాయక్,శైలశ్రీ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీని ఆరోగ్యవంతంగా చూడాలన్నదే తన సంకల్పం

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కురువంక పంచాయతీని ఆరోగ్యవంతంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు.శనివారం పంచాయతీ పరిధిలో శ్రీసీతారామ కళ్యాణ మండపం వద్ద స్వాస్థ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు.ఇందులో భాగంగా ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల తగుజాగ్రత్తలు తీసుకోవాల న్నారు.ప్రస్తుత ఆహారపు అలవాట్లు,వాతావరణ ప్రభావంతో ప్రజలు పలురకాల వ్యాధుల బారిన పడుతున్నార న్నారు. మానసిక ఆందోళనలతో బీపీ,షుగర్ వ్యాధులకు గురవు తున్నారన్నారు. కావున ప్రజలు మంచి అలవాట్లతో,ప్రశాంత వాతావరణంలో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిం చారు.ఈ వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన స్వాస్థ ఆసుపత్రి వారికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో బీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్,కురువంకజనసేననాయకులు శ్రీనివాసులు, మహిళనాయకురాలు లక్ష్మీ,వార్డు మెంబర్ నాగరాజ, చిప్పిలి మాజీ సైనికుడు శివారెడ్డి, చిన్నరాయుడు, నరసింహులు,నాగరాజ,యువనాయకులు సద్దల హరి,చిరంజీవి,హరీష్,స్వాస్థసీనియర్ సిస్టర్స్ నందిని సుజాత,జనరల్‌ఫిజీషియన్ సతీష్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ పవన్,ఫీల్డ్ వర్కర్ హేమంత్ ,ప్రశాంత్ సత్సంగ్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ దివస్ పై అవగాహన ర్యాలీ

**కలికిరి మేజర్‌న్యూస్:** స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలికిరి పట్టణంలో శనివారం ఉదయం 11 గంటలకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో భాగంగా కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్ ఎల్లయ్య, ఈ ఓ అశోక్ మరియు టిడిపి నాయకులు రెడ్డి వారి యోగేష్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది సచివా లయ సిబ్బందితో కలిసి పంచాయతీ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులకు యోగేశ్వర్ రెడ్డి హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఇల్లు, మన పరిసరాలు, మన చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఇంటింటికి వెళ్లి చెత్తబుట్టలను పంపిణీచేసి చెత్తను సేకరించారు.అనంతరం కలికిరి పట్టణంలోని మదనపల్లి మార్గంలో రోడ్డుపై ఇరువైపులా పేర్కొన్న ఇసుకను చెత్తాచెదారాన్ని పంచాయతీ కార్మికులతోతొలగించేకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య సచివాలయ సిబ్బంది పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## విద్వాన్ కొత్త నరసింహులు ఆకస్మిక మరణం



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సుదర్శన్ థియేటర్‌కు ఎదురు వీధిలోగల విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్యాత్మిక ప్రవాచకులు విద్వాన్ కొత్త నరసింహులు శనివారం ఆకస్మిక మరణంపొందారు. హిందీ ఉపాధ్యాయులుగా,రామాయణ, మహాభారత, భాగవత, భగవద్గీతాది గ్రంథాల ప్రవాచకులుగాకొత్తనర్సింహులుపట్టణవాసులకే కాక జిల్లా వాసులందరికీ సుపరిచితులు.ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.వీరి ఆకస్మికమరణంపట్లటిటిడిజిల్లాప్రోగ్రాంఅసిస్టెంట్‌గోపిబాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ధార్మిక సంబంధితకార్యక్రమాలలోచేదోడువాదోడుగానున్నవిద్వాన్‌కొత్త నరసింహులుమరణం తమకు తీరని లోటని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వారపు సంతలో కంపచెట్లను తొలగించిన పంచాయతీ కార్యదర్శి

### నేటి దినపత్రిక సూర్యకు స్పందన

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పంచాయతీ పరిధి లో ప్రతి మంగళ వారం జరిగే వారపు సంతలో పాలకవర్గం గత మూడు సంవత్సరాలుగా కంపచెట్లు వేస్ట్ మట్టిని తొలగించకపోవడంతో అవి వేపుగా పెరిగి పోయాయి. ఈ జాగాలో మన్ను రాళ్లు ఇతర వ్యర్థాలు పడేస్తున్నారు. అయినప్పటికీని వ్యాపారస్తులు కొనుగోలుదారులు స్థలాభావ కారణంగా కంపచెట్ల కిందనే వ్యాపారాలు సాగిస్తున్నారు ఈ వార్తను నేటి దినపత్రిక సూర్య గత నెల 22వ తేదీన ప్రచురించినది. వార్తకు స్పందించిన పీలేరు పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ మూడు రోజులకు మునుగు జెసిబి సహాయంతో కంపచెట్లను మట్టిదిబ్బలను తొలగించి ట్రాక్టర్లలో మట్టిని తొలగించారు.అదిసోమవారంవారపుసంతలోచెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు.వ్యాపారస్తులకుకొనుగోలుదారులకురాగురెడ్డిసదుపాయాన్ని కల్పించారు.ఈసందర్భంగాగురుమోహన్‌మాట్లాడుతూనా పరిధిలో పంచాయతీ ఆర్థిక అభివృద్ధికి కార్మిక సమస్యలను పరిష్కరిస్తున్నాని ఆయన తెలిపారు.



# ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందే

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల యందు ప్రతి మూడవ శని వారం ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించడం, ప్రతిజ్ఞ చేపట్టడం, చెత్త సేకరణ గురించి ఇంటి యజమానులకు మరియు గ్రీన్ అంబాసిడర్లకు అవగాహన కల్పించడం జరిగినది.పుల్లంపేట గ్రామపంచాయతీ నందు సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో 1. గ్రామ సచివాలయ పరిసరాలను శుభ్రం చేసి చెట్లను నాటడం జరిగినది 2. రోడ్డు వెంబడి ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేయడం జరిగినది 3. చెత్తను తడి చెత్త, పొడి చెత్త ప్రమాదకరమైన చెత్తగా విడుదయుట అనే అంశంపై ఇంటి యజమానులకు అవగాహన కల్పించడం జరిగినది. చెత్తను సేకరించు విధానం పై గ్రీన్ అంబాసిడర్లకు కూడా అవగాహన కల్పించడం జరిగినది 4. అవగాహన ర్యాలీ లు నిర్వహించి ఎంపీయుపి స్కూల్ పుల్లంపేట నందు ప్రతిజ్ఞ చేపట్టడం జరిగినది 5. చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్ బిన్‌లోనే ఉంచుకొని గ్రీన్ అంబాసిడర్లకు అంద జేయవలసిందిగాషాపు యజమానులకు సూచించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల కార్యాలయఏవోశ్రీవైశ్రీధర్‌రెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులుఇన్చార్జి విస్తరణఅధికారికెముత్తయ్య , సచివాలయ సిబ్బంది, ఉపాధ్యా యులు, విద్యార్థినీ విద్యార్థులు, ఐసిడి ఎస్ సూపర్వైజర్ , అంగన్వాడి వర్కర్లు, గ్రామ ప్రజలు, గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొనడం జరిగినది.



# ప్రజాదర్బార్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి




## అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ప్రతి శనివారం రోజున ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే అధికారులతో కలిసి పరిష్కరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజల నుండి దాదాపు 300పైన అర్జీలను స్వీకరించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలు పట్టాదార్ పాసుపుస్తకాలు,బీసీ కార్పొరేషన్ రుణాలు,ఇళ్ల పట్టాలు, నూతన రేషన్ కార్డులు, పింఛన్లు, రోడ్డు, త్రాగునీరు సమస్య, కాలవలు,పరిశుభ్రత తదితర సమస్యలపై ఎమ్మెల్యేకి అర్జీల రూపంలో అంద జేశారు. అన్ని అర్జీలను స్వీకరించి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన అర్జీలనుత్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల,ఎంపీడీవో తాజ్ మస్రూర్,సిడిపిఓ సుజాత,వివిధ శాఖల అధికారులు నాయకులు సంగం శ్రీనివాసులు, షంషీర్,నాగూర్ వలి,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకట రమణారెడ్డి,జంగాల వెంకటరమణ,బీదం గురునాథ్ యాదవ్,కమలామర్రి కృష్ణ,జెసిబి మధుసూదన్ రెడ్డి,చెంగ్రాయుడు,పెంచుపాడు స్వామి,జెసిబి వేణు,కత్తి లక్ష్మన్న,చుక్కా విజయ్ కుమార్,మంగళ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులోని బండ్ల వీధిలో కనీస వసతులు కొరత : పట్టించుకోని పాలకవర్గం

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణం బైపాస్ రోడ్డు జూనియర్ కాలేజ్ ఆనుకొని ఉన్న బండ్ల వీధి చాలా అధ్వాన స్థితిలో ఉన్నది. ఇటీవల ఆర్‌ఓబి అధికారులు జూనియర్ కళాశాల నుండి అజంతా మిట్ట వరకు ఇంతవరకు పెద్ద కాలువను రోడ్డుకు ఇరువైపులా ఎత్తు పెంచి కాలువలను నిర్మించారు. దీనివల్ల బండ్ల వీధి చాలా లోతులో ఉండిపోయింది అంతకు మునుపుఈ బండ్ల వీధిలో సుమారు 200 మంది కాపురాలు ఉన్నారు. పంచాయతీ వారు కనీస వసతులను ఏర్పాటు చేయలేదు. మురికినీటి కాలువలు నిర్మాణము అసలే చేయలేదు. పంచాయతీ స్వీపర్లు అసలే రావడం లేదు. ఈ వీధి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది గత మూడు సంవత్సరాలలో పాలకులకు ఎన్నో అర్జీలు ఆ ప్రాంతవాసులు ఇచ్చారు అయినా ఎవరు పట్టిం చుకోలేదు. కనీసం చెత్త బండి కూడా ఈ వీధికి రాని పరిస్థితి ఉన్నది. ఈ వీధిలో ఉన్న పరిస్థితులను జిల్లా పంచాయతీ అధికారికి, ఈవోపీఆర్డీకి వీధి వారు



ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై ఎస్సీ ఎస్టీ మానిట రింగ్ సమావేశంలో కూడా ఫిర్యాదు చేశారు. అయినా ఎవరుగాని బండ్ల వీధి అభివృద్ధిపై పట్టించుకోలేదు. ఇంటి పన్నులుమాత్రం వసూలు చేస్తున్నారు. ప్రస్తుతపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులలో గాని పన్ను వసూళ్లలో గాని అన్నింట తానై అభివృద్ధి చేస్తున్న కార్యదర్శి గురు మోహన్ ఈ బండ్ల వీధి వచ్చి తనిఖీ చేసి వీధివాసులకు న్యాయం చేయాలని వారు పత్రిక ముఖంగా కోరుతున్నాం.



# ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం రామసముద్రం పంచాయతీలోని యు.వెంకటంపల్లి గ్రామానికి చెందిన కాకర్ల రాజమ్మ పేరు మీద 1,12,000రూపాయలు సీ.ఎం.రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన చెక్కును కాకర్ల ప్రభాకర్ రాజమ్మ దంపతుల ఇంటికి స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇం చార్జ్,కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, సతీమణి ముక్కా వరలక్ష్మిఅందజేశారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో పుల్లం పేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలీ జగదీశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు లింగుట్ల వెంకట రమణనాయుడు,పోలూరు కృష్ణమ నాయు డు, కేశినేని నారాయణ నాయుడు, నాయుడు యూనిట్ ఇంచార్జ్‌చుండుఈశ్వర్‌నాయుడు,బాసినేని మనోహర్ నాయుడు,బత్తినవేణుగోపాల్‌రెడ్డి,లింగుట్ల అశోక్, పణింద్రసింగమాలసాయిగిరీష్ రెడ్డి, సాయి రాహుల్ రెడ్డి,లింగుట్లలక్ష్మయ్య, తాళ్లూరు నాగరాజ యాదవ్, చెంగల్‌రాయుడుయాదవ్ఎన్.డి.ఏ కుటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తన ప్రేమను నిరాకరించిందనే కక్ష్యతోనే యువతిపై ఘాతకం

## - గంటల వ్యవధిలోని సైకో ప్రేమోన్మాది అరెస్ట్ - జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** యువతిపై యాసిడ్ దాడికి తెగబడిన ప్రేమోన్మాదిని గంటల వ్యవధిలో పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు.నిందితుడిన కఠినంగా శిక్షిస్తామని ఎస్పి స్పష్టం చేశారు.శనివారం మదనపల్లె డిఎస్పి కార్యాలయంలో ప్రేమొన్మాది నిందితుడు గణేష్ ను ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డి.ఎస్.పి కొండయ్య నాయుడు,సిఐలు ఎస్సైలు అరెస్టు చూపించారు.ఈ సందర్భంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ యువతిపై యాసిడ్ దాడి,ఆపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన నిందితున్ని గంటల వ్యవధిలో,జిల్లా దాటకుండా పట్టుకోవడం జరిగిందని,నిందితున్ని పట్టుకోవడంలో మా పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించారని తెలిపారు. మదనపల్లె పట్టణం వైయస్సార్ కాలనీలో నివాసముంటున్న శంకారపు మురళి కుమారుడు శంకారపు గణేష్ (22) గుర్రంకొండ మండలం, నడిమికండ్రిగ పంచాయతీ,ప్యారంపల్లికి చెందిన జనార్ధన కుమార్తె గౌతమి (22)లు మదనపల్లిలో ఒకే కళాశాలలో చదువుకున్నారని,అప్పటినుంచి ప్రేమ పేరుతో గౌతమిని సదరు నిందితుడు గణేష్ వేదించేవాడని,అయితే ఆమె నిరాకరిం చడంతో ఆమెపై కక్ష పెంచుకున్నట్లు తెలిసిందన్నారు.ఈ క్రమంలో గౌతమికి తన మేనత్త కుమారుడితో ఈనెల 7వ తేదీన నిశ్చితార్థం కాగా ఫిబ్రవరి 29న వివాహం కానుంది.దీన్ని జీర్ణించుకోలేని గణేష్ తనకు దక్కని గౌతమి మరెవ్వరికీ దక్కకూడదన్న కక్షతో ఆమెపై పగపెంచుకుని అఘాయిత్యానికి పన్నాగం పన్నాడన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం యాసిడ్ కొనుగోలు చేసి గౌతమిపై దాడి చేసేందుకు శుక్రవారం ఉదయాన్నే ప్రారంపల్లికి చేరుకున్నాడని, గౌతమి ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి ఇంట్లోకి చొరబడి ఆమెతో వాగ్వాదానికి దిగాడు.ఆపై వెంట తెచ్చుకున్న యాసిడ్ నోట్లో పోసే ప్రయత్నం చేయడంతో ఆమె ప్రతిఘటించగా ముఖంపై చల్లాడు.అంతేకాకుండా ఇంట్లో ఉన్న కత్తితో ఆమె మెడ,గొంతు,చేతులపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించగా అమెకు రక్త గాయాలయ్యాయి.




తనపై గణేష్ దాడిని ప్రతిఘటిం చిన గౌతమి ప్రాణాలు దక్కించుకుందే కాని తీవ్రంగా గాయపడింది. గమనించిన కుటుంబ సభ్యులు బంధువులు బాధితురాలిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనలో ఫిర్యాదు తీసుకున్న పోలీసులు నిందితుడు కోసం గాలింపు చేపట్టారు.శుక్రవారం ఉదయం 6 గంటలకు సంఘటన జరగ్గా,బెంగుళూరుకు పారిపోయేందుకు సిద్దంగా ఉన్న నిందితున్ని మధ్యాహ్నం 3 గంటలకు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందన్నారు. నింది తుడిపై నేరం రుజువయ్యేందుకు అన్ని ఆధారాలు సేకరించామని కచ్చితంగా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు.నిందితున్ని గంటల వ్యవధిలో అరెస్టు చేసేందుకు సహకరించిన డి.ఎస్.పి సీఐలను అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇచ్చిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులువారిపల్లి మండలంలోని 3,02, 000 రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధ్యులకు అందించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,బాధ్యుల ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను అధించిన ముక్కా వరలక్ష్మి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఓబులవారిపల్లి మండలం, ముక్కవారి పల్లి పంచాయతీ సంజీవపురం గ్రామానికి చెందిన చింత ప్రభావతికి హాస్పిటల్ నందు చికిత్స కొరకు ముందస్తుగా 60000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ చెక్కు ప్రభావతికుటుంబ సభ్యులకు అందజేసిన ముక్కా వరలక్ష్మి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేఅరవశ్రీధర్‌కార్యక్రమంలోఎన్డీఏకూటమినాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ఓ బృహత్తర కార్యక్రమం

## – టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రా రెడ్డి



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకల చెరువు మండల మూడు రోడ్ల కూడలి నందు శనివారం నేను – నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని నావంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నానునంటూ నూతనంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ములకలచెరువు మూడు రోడ్ల కూడలిలో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ములకలచెరువు జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలఉపాధ్యాయబృందమువిద్యార్థులు పాల్గొన్నారు. ఎంపీడీవో హరినారాయణ అధికార బృందం,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె.వి.రమణ,మాజీసర్పంచ్ ఎర్రగుడి సురేష్, ఎం.రామ్మూర్తి,పాస్టర్ సీన,భజంత్రీ రామానుజులు రసూల్ బషీర్,సుబ్బి నాయుడు,శంకర, నీలకంఠరెడ్డికూటమినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుండుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం ఆవరణలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం తలపెట్టిన లిస్వచ్ఛ ఆంధ్రలి లిస్వర్ణ ఆంద్రలి ఈ కార్యక్రమంహెడ్‌మోస్టర్ జయన్న నేతృత్వంలో నిర్వహించిన సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ కూటమి నేతలతో కలిసి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాద్యాయులు సమక్షంలో మైదానంలో పూడ్చిన మొక్కలు ప్రస్తుతం చెట్లుగా పెరగడంతో ఆ చెట్ల క్రింద పాదులను శుభ్రం చేస్తూ పచ్చి గడ్డి చిత్తు కాగితాలు పిచ్చి మొక్కలు లాంటివి తొలగిస్తూ శ్రేమదానంచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీరాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీశ్ మండల ఆధక్షులు యస్ వి రమన్ గౌడ్ కిసాన్ మోర్చా జోనల్‌ఇంచార్జికె వెంకటరమరాజు, మాజీ ఎంపిటీసీ నంద్యాల రామయ్య, ఆచారి తదితర ఉమ్మడి పార్టీల నాయకులు జనశైనికులు పాల్గొన్నారు.



# నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో - ఐ రైస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

**22 రోజుల ట్రైనింగ్ - 2 నెలల ఫీల్డ్ ట్రైనింగ్ శిక్షణ**
**సింజెంట ఫౌండేషన్ ఇండియా సంస్థ ప్రతినిధి సందీప్ కుమార్..**






కడప, మేజర్‌న్యూస్ : యువత కోసం భారత వ్యవసా య పరిశోధన మండలి జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సంస్థ సం యు క్తంగా సింజెంట ఫౌండేషన్ ఇండియా సహకారంతో కడపలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో ఐ రైస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించడం జరిగిం దని రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి తెలిపారు, ఐ రైస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సింజెంట ఫౌండేషన్ ఇండియా సంస్థ ప్రతినిధి ఈ సందీప్ కుమార్, ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ రైస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మార్కెటింగ్ వ్యూ హాలు, సేంద్రియ వ్యవసాయం, ప్రభుత్వ పథకాలపై వివరమైన అవగా హన కల్పించడం జరుగుతుందన్నారు, శిక్షణ కాలం 22 రోజులు పా టు రెండు నెలల ఫీల్డ్ ట్రైనింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అలాగే జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సంస్థ నుంచి సర్టిఫికెట్ ఇచ్చి, రెండు నెలల ఫీల్డ్ ట్రైనింగ్‌కి గాను స్టైఫండ్ రూ.7000 వరకు ఇవ్వడం జరు గుతుందన్నారు. ఈ ట్రైనింగ్ లో ఉన్నత ప్రతిభ కనబరచిన వారికి ఉద్యోగ అవకాశం కూడా కల్పించబడునని తెలిపారు, అనంతరం నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బారాంరెడ్డి మాట్లా డుతూ నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో జరుగుతున్న ఐ రైస్ ట్రైనింగ్ ప్రోగ్రా మ్ శిక్షణ పొందాలనుకున్న ఆసక్తి గల వారు వివరాల కోసం 9063082227 నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు..

# కలిసికట్టుగా పని చేద్దాం.. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో జిల్లాలో మొదటి స్థానంలో నిలబెడతాం

**బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ - మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..**





బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ని ప్రజలు కలిసికట్టుగా పని చేద్దాం స్వచ్ఛ ఆంధ్ర ,స్వచ్ఛ దివస్ కార్యక్ర మాన్ని జిల్లాలోని మొదటి స్థానంలో నిలబెట్టాలని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే భాగంగా. బద్వేల్ రెవెన్యు డివిజనల్ అధికారి చంద్ర మోహన్ గారి ఆధ్వర్యంలో బద్వేల్ తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి, బద్వేల్ తహశీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ గోపాల్ ,రెవెన్యు సిబ్బంది,పోలీసు సిబ్బంది, పురపాలక సంఘంలో అందరూ సచివాలయాల అధికారులు ప్రజలు స్వచ్ఛందంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాలన్నీ శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం పై రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఈ కార్యక్రమం పై ప్రజలకి అవగాహన కలిగించారు అనంతరం ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్ర మంలో భాగంగా ప్రజారోగ్య సిబ్బందికి మునిసిపల్ కమీషనర్ నరసిం హారెడ్డి హెూం కంపోస్టింగ్ , తడిచెత్త పొడి చెత్త వేరు చేయుట వంటి విషయాలపై అవగాహన (కెపాసిటీ బిల్డింగ్) కల్పించారు. బద్వేల్ పురపాలక సంఘంలోని 23 సచివాలయాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ స్కూల్‌లు కాలేజ్‌లలో నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట,హెూం కంపోస్టింగ్ పైన అవగా హన కల్పించారు.

కార్యక్రమంలో భాగంగా కోటవీధి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మునిసిపల్ కమీషనర్ పాల్గొని విద్యా ర్థినులకు తడిచెత్త పొడి చెత్త వేరు చేయుట గురించి వివరించి విద్యార్థి దశనించే మనము తమ తమ పరిసర ప్రాంతాలలో ఇష్టానుసార రీతి లో ఎక్కడపడితే అక్కడచెత్తను వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకో వాలని అవగాహన కల్పించారు. విద్యార్థులతో ఉపాధ్యాయ సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని సాయి శక్తుల శ్రమిస్తామని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోరెవెన్యు సిబ్బంది,పోలీసు సిబ్బంది, పురపాలక సంఘంలో అందరూ సచివాల యాల సిబ్బంది పాల్గొని పరిసరాలు శుభ్రం చేశారు.

# సీతారాముల కళ్యాణం విగ్రహ ప్రతిష్ఠలో ఎంపీ ప్రత్యేక పూజలు

పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం ఆ గూడూరు గ్రామంలో సీతారాముల కళ్యాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం కమలాపురం మండలం పందిళ్లపల్లి గ్రామంలో బోగదమ్మ విగ్రహ ప్రతిష్ట, వేంపల్లి మండలం బక్కన్నగారిపల్లి తాండలో మారెమ్మ సేవా లాల్ గుడి మరియు తొండూరు మండలం అగడూరు గ్రామం శ్రీ సీతారామ కళ్యాణ విగ్రహ ప్రతిష్ట కు హాజరైనారు, అనంతరం పలు వివాహాలకు హాజరైనారు, ఆ తరువాత సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు లో సీనియర్ కార్యకర్త రమణారెడ్డి అనారోగ్యం తో మృతి చెందారు ఆయన భౌతికాయానికి నివాళులర్పించిన పార్లమెంట్ సభ్యులు శ్రీ వైయస్ అవినాష్ రెడ్డి నివాళులర్పించరు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ముద్దనూరులో ర్యాలీ, మానవా హారం



ముద్దనూరు, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ముద్దనూరు పాత బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించి.,మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది. ముద్దనూరు మండలం, మండలంలోని గ్రామపంచాయతీలను పరిశుభ్రంగా స్వచ్ఛంగా ఉంచుకోవాలన్న సందేశాన్నిస్తూ ఈ ర్యాలీ, మానవహారం కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ముద్దనూరు ఎంపీడీవో ముకుం ద రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి, తో పాటు ముద్దనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి ,ఎక్సైజ్ స్టేషన్ సర్కి ల్ ఇన్స్పెక్టర్ విన్నీ లత, ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి, యువోపిఆర్డి వీరభద్రుడు, ముద్దనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బోనం సరళ, ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహులు, ఉపాధి హామీ ఏపీవో గంగయ్య, వెలుగు ఏపీఎం అపర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమా రాణి, లతోపాటు హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, స్వయం సహాయక బృందాలు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులో ముద్దాయి అరెస్ట్



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : కడప జిల్లా మైదుకూరు డిఎస్పి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు మరియు ఎస్ఐ కొండారెడ్డి లకు రాబడిన సమాచారం మేరకు పట్టణంలోని చిదా నంద నగర్‌లో నివాసం ఉంటున్న కను మలపూటి రమణయ్య నుండి 1081 గ్రా ముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. రమణయ్య ను విచారించగా కడప పట్టణానికి చెందిన పొట్టి పోగు ప్రవీణ్ అనే వ్యక్తి నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నట్లు తెలిపారు. శనివారం మధ్యాహ్నం అతనిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్ర మంలో హెడ్ కానిస్టేబుల్ దుర్గ మోహన్ రెడ్డి, కానిస్టేబుల్‌లు రవితేజ, బాలనరసింహులు, రాజశేఖర్, భాష పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాల ర్యాలీ

**సీఐ షేక్ రోషన్ ఎస్ఐ ప్రతాప్ రెడ్డి**



కమలాపురం మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా కమలాపురం సిఐ రోషన్ ఎస్ఐ ప్రతాపరెడ్డి స్థానిక సి ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలని సిఐ అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరి అన్నారు అత్యధికంగా మరణాలు రోడ్డు ప్రమాదాలు వల్లే జరుగుతున్నాయని కుటుంబంలో ఒకరి మరణం అందరిని బాధిస్తుందని అందుకే డ్రైవింగ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ సమాచారాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ రోషన్ ,ఎస్సై ప్రతాపరెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దూలంవారిపల్లెలోని ఫిల్టర్ వాటర్ ప్లాంట్ మూసివేత

### ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను వెంటనే ప్రారంభించండి



కలసపాడు, మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ పంచాయతీ లోని దూలంవారిపల్లె గ్రామ ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిల్టర్ వాటర్ ప్లాంట్‌ను మూసి వేయించడంతో ఫిల్టర్ వాటర్ వినియోగులు త్రాగు నీటికి కటకట అంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. దూలంవారిపల్లె లో శుద్ధ జలం(త్రాగునీరు) ఎంతో ఆర్భాటంతో ప్రారంభించిన రాజకీయ నాయకులు అకస్మాత్తుగా శుద్ధ జలాల ప్రభుత్వ (పిల్టర్ వాటర్) దూలంవారిపల్లె గ్రామంలోని వాటర్ ప్లాంట్‌ను మూసీ వేయటం బొర్‌లలోని నీటిని త్రాగుటకు ప్రజలు ఫిల్టర్ నీటికి కటకట అంటూ స్థానిక ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు దళితులు, బీసీలు అధికారులను కోరుతున్నారు.

# రభీ సీజన్ ముగుస్తున్న పెట్టుబడి సాయం అందించని ప్రభుత్వం

### తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్
### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి డిమాండ్



కడప సిటీ, మేజర్‌న్యూస్: ఉమ్మడి మేనిఫెస్టో 2024లో సూపర్ సిక్స్ లో భాగమైన ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సహాయం (అన్నదాత సుఖీభవ) ఇస్తామని హామీని ఊదరగొట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఖరీఫ్‌లో మొండి చేయి చూపించింది. కనీసం రభిలో నైనా సాయం అందుతుందని భావిస్తున్న రైతులకు సీజన్ ముగింపు దశకు వస్తున్న ఇప్పటికీ నిరీక్షణ మిగిలిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎండి విజయ జ్యోతి విమర్శించారు. గత ప్రభుత్వం రైతు భరోసా పేరుతో కేంద్రం అందించే మొత్తంతో కలిపి ఒక్కో రైతుకు రూ. 13500 ఇచ్చిందన్నారు. కౌలు రైతుల్లో గుర్తింపు కార్డు ఉంటే ఓసి సామాజిక తరగతికి చెందిన వారికి మినహా, మిగతా వారికి రైతు భరోసాను వర్తింపజేసింది. అయితే కౌలు రైతులకు గుర్తింపు కార్డు మంజూరులో నెలకొన్న అవాంతరాల వల్ల ఎక్కువ మంది కౌలు దారులు రైతు భరోసాను పొందలేక పోయారు. టిడిపి కూటమి నేతలు ఎన్నికల అప్పుడు అధికారంలోకి వస్తే కౌలుదారులకు అందరికీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20000 అందిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రైతులందరికీ రూ.20000, ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి నుంచి రూ.6000 కలిపితే మొత్తం రూ.26,000 జమ చేయాలని కోరారు. అలాగే తల్లికి వందనం 2023 24, 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులందరికీ ఏడాదికి రూ.15000 చొప్పున ఆర్థిక సహాయం అందించాలని టిడిపి కూటమిని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

# వృద్ధులకు పెన్షన్ సౌకర్యం కల్పించండి



వేంపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రము లో కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత సామాజిక పెన్షన్ కొత్తగా పొందడానికి వృద్ధులకు అవకాశం కల్పించాలని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రసాద రావు ఒక ప్రకటనలో కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత పెన్షన్ మొత్తం రూ. 4000లకు పెంచారని ఇది హర్షనీయం అన్నారు. అయితే చాలా మంది పెన్షన్ పొందడానికి సాధికార సర్వే అడ్డంకిగా ఉందని అన్నారు. కొత్తగా పెన్షన్ పొందాలంటే సర్వే నివేదిక కు మార్పులు చేయాలని కోరారు. ముఖ్యంగా పిల్లలు వున్నవారు ఉద్యోగాలు పొంది వెళ్లి పోయారని. పెద్దలు తగినంత ఆదాయం లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలంటే సర్వే రిపోర్ట్‌కు సంబంధం లేకుండా చేయాలని కోరారు. సాధికార సర్వే కు సంబంధం లేకుండా పెన్షన్ కు దరఖాస్తు చేసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని అర్హులకు అవకాశం వస్తుంద ని కోరారు. ఇప్పటికే వేళ దరఖాస్తులు కలెక్టర్ కార్యాలయంలో సచివాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వ ఉత్తర్వులు కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# నిభంధనలు పాటిస్తే ప్రాణానికి ముప్పు ఉండదు

### ఎస్ఐ తిరుపాల్ నాయక్



వేంపల్లె, మేజర్‌న్యూస్: అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువ శాతం జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని ఎస్ఐ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, దేవి ఇంటర్ కళాశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని కోరారు. డ్రైవింగ్ లో నైపుణ్యం సరిగా లేకపోవడంతో పాటు రోడ్డు భద్రతా జాగ్రత్తలు పాటించకపోవడం, అవగాహన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వలన ప్రమాదాలు చాలా జరుగుతున్నట్లు చెప్పారు. అసురక్షిత డ్రైవింగ్ ధోరణి వలన వాహన ప్రమాదాలు జరగడంతో పాటు చాలా మంది మరణిస్తున్నట్లు చెప్పారు. అలాగే శరీర అవయవాలను శాశ్వతంగా కోల్పోతున్నారని చెప్పారు. సీటు బెల్టులు, హెల్మెట్ లు ధరించడం లాంటివి చేస్తే రోడ్డు ప్రమాదాల కారణంగా గాయాలు, మరణాలను తగ్గించవచ్చు అన్నారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఏకాగ్రతను పాటించాలని కోరారు. అలాగే మొబైల్ ఫోన్లను మాట్లాడవద్దని చెప్పారు. భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని చెప్పారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు.

# వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్



కడప క్రైం, మేజర్‌న్యూస్: నగర శివార్లలోని పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ శనివారం సందర్శించారు. శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ స్థాయి సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. నిరంతరం వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిం చేందుకు సీనియర్ పోలీస్ అధికా రులు, ఆయా రంగాల్లో లబ్ధప్రతిష్టులైన ఫ్యాకల్టీతో ఇస్తున్న ట్రైనింగ్ క్లాసెస్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలని, సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా, ఓదార్పు తో మాట్లాడి వారికి సాంత్వన కల్పించేలా వ్యవహరిం చాలని ఆదేశించారు. అనంతరం డి.టి.సి లోని కంప్యూటర్ ల్యాబ్, ప్రిన్సిపల్ కార్యాలయం, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్, బ్యారక్ లను పరిశీలించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలిం చి పరిష్కరిస్తామని డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి లకు సూచించారు. ఈ సందర్భంగా శిక్షణా కేంద్రంలో జిల్లా ఎస్.పి ఎర్ర చందనం మొక్కను నాటారు. కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, ఆర్.ఐ శివరాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాళ్లపల్లెలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



వేంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాళ్ళపల్లి డాక్టర్ స్వాతి సాయి ఆధ్వర్యములో వేంపల్లి మండలములోని అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్స్ యందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాళ్ళపల్లి నందు ప్రభుత్వము నిర్ణయించిన ఉత్తర్వుల మేరకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్యం తాళ్ళ పల్లిలో ర్యాలీ, ప్రతిజ్ఞ పరిసరాలను మరియు ఆరోగ్యకేంద్రం లోని వివిధ గదులను యంత్రపరికరాలు మొదలగు పరికరాలు శుభ్రం చేసి వుంచడం జరిగినది.గ్రామ ప్రజలకు ఇళ్ళ పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకో కోవాలని ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన వ్యర్థాలను తడి చెత్త కోసము ఆకుపచ్చ బుట్టను, పొడి చెత్త కోసం నీలం రంగు బుట్టను హానికర వ్యర్థాల కోసం ఎరుపు రంగుల బుట్టలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ నిజాముద్దీన్ డాక్టర్ పృధ్వీ సిహెచ్ఓ వెంకటరత్నం , హెూచ.ఇ. షఫీ వున్నిసా ఎం.పి. హెచ్ఇఓ ఫకృద్దీన్, సూపర్వైజర్‌లు అరుణ దేవి, అంకయ్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంజీవరాయునికి విశేష పూజలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: త్రేతాయుగం నాటి చరిత్ర కలిగిన మహిమాన్వితమైన వెల్లాల బాలాలయశ్రీ సంజీవరాయ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి ప్రతి శనివారం విశిష్టమైన రోజు కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు ఉదయమే ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి పూజా కార్యక్రమాల్లో భక్తులు పాలుపంచుకున్నారు శ్రీ సంజీవరాయ స్వామి అన్నదాన సత్రంలో ఇక్కడికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దేవస్థానం ఆవరణంలోని పార్వతీ సమేత శ్రీ భీములింగేశ్వర స్వామి వరి సిద్ధి వినాయక,వీరభద్ర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలను భక్తులు సందర్శించారు శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ పునఃనిర్మాణం లో భాగంగా బేస్ మట్టం వరకు ఆలయ నిర్మాణ పనులు జరిగి గ్రానైట్ రాయితో బాండ్ రాయిని వేశారు ఒక వరుస వరకు గ్రానైట్ రాయితో ఆలయ నిర్మాణం పనులు చేపట్టారు ఈ ఆలయ పునఃనిర్మాణానికి దేవస్థానం మ్యాచింగ్ గ్రాంటుతో కలిపి దేవాదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ కింద 3.55 కోట్లు మంజూరు చేసింది

# పరిశుభ్రత పాటించాలి జెడ్పి సీఈవో



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ ఫిబ్రవరి 15 పెల్లి మర్రి మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఈరోజు జరిగిన స్వర్ణ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ పాల్గొన్నారు మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నుండి బయలుదేరి సచివాలయం జూనియర్ కాలేజీ, హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పిఓపిఆర్‌డి శివరాం రెడ్డి మండల విద్యాశాఖ అధికారి సుజాత నాయక్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఇందిరా పెండ్లిమర్రి సర్పంచ్ నాగమల్లారెడ్డి ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలి

## ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు



చెన్నూరు, మేజర్‌న్యూస్: సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకొని జాగ్రత్త వహించాలని ఎంపిడివో కిరణ్ మోహన్ అన్నారు. శనివారం భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవల ప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక నేరాలపై పొదుపు సంఘాల మహిళలకు అవగాహన నిర్వహించారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఆర్థిక నేరాలు ఎక్కువ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సైబర్ నేరాలు జరిగిన తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు తక్షణ ఫిర్యాదు చేయాలని అలాగే స్థానిక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం కెనరా బ్యాంక్ ఎఫ్. యల్.సి సి.వీరప్రసాద్ మాట్లాడుతూ అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీలను వ్యక్తిగత సమాచారం ఎవరికీ షేర్ చేయవద్దని డిజిటల్ అరెస్ట్, వాట్సాప్ లింకులు,చిన్న పిల్లలు గేమ్ లాడుట వంటి అన్ని విషయాలపైన జాగ్రత్తగా ఉండి సైబర్ నేరాలు అరికట్టాలని సూచించారు.కెనరా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక నేరాల పట్ల సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగినప్పుడె వీటిని అరికట్టగలమని తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాలు,ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని తెలియచేయకూడదన్నారు. అటువంటిది ఏదైనా మీ దృష్టికి వచ్చినపుడు 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. డిజిటల్ లావాదేవీలు,ఏటీఎంలు,ఏటీఎం పైన ఉన్నటువంటి నెంబర్లు, ఓటీపీ నెంబర్లు,పిన్ నెంబర్లు, ఫోన్ల ద్వారా ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. అలాగే మన డబ్బులు సైబర్ మోసాల ద్వారా పోయిన వెంటనే 48 గంటల లోపల ఫిర్యాదు చేసిన ఎడల తిరిగి వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు.హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ నివారణపై తమ సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా కళాజాత బృందం కె .ఎస్ రూరల్ మీడియా ప్రతినిధులు చక్కగా కళాజాత ద్వారా మహిళా సంఘాలను ఉపాధి హామీ కూలీలను గ్రామ ప్రజలను సైబర్ క్రైమ్స్ పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది,మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గండి క్షేత్రం లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



చక్రాయపేట, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా గండి క్షేత్రం లో ఈఓ వెంకటసుబ్బయ్య ,ఛైర్మెన్ కృష్ణతేజ ఆలయ సిబ్బంది తో కలిసి ప్రతిజ్ఞ చేశారు.గండి క్షేత్రం లో ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రం చేసారు.గండి క్షేత్రం కు వచ్చే భక్తులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెట్టకుండీలలో మాత్రమే వేయాలని సూచించారు.ఆలయ ప్రాంగణన్ని శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో భాగంగా జిల్లాలో గండి క్షేత్రం ను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, మిరాశీ ప్రధాన అర్చకులు రాజా అయ్యంగార్ స్వామి, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లింగాలలో స్వచ్ఛ- ఆంధ్ర, స్వచ్ఛ- దివస్ అవగాహన ర్యాలీ



లింగాల, మేజర్‌న్యూస్: ప్రతినెలా మూడోశనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని, లింగాల ఇంచార్జి ఎంపీడీవో లోకేశ్వరరావు పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఈనెలలో సోర్స్ - రిసోర్స్ ఇతివృత్తంతో చేపట్టిన ఈకార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం, మనచుట్టూఉన్న పరిసరాలను శుభ్రంగాఉంచి, దోమలుపెరగకుండా చూడడం, మొక్కలపెంపకాన్ని విస్తృతంగా చేపట్టి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయడం ద్వారా మనఇంటినే కాకుండా,మొత్తం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర స్వప్నం సాకారమతుందని, అదేవిధంగా అడవులను విచక్షణారహితంగా నరికివేయడంవల్ల, జంతువుల ఆవాసాలను ధ్వంసం చేయడం, అడవులలో నీటివనరులు లేకుండా చేయడం తదితర మానవ దుశ్చర్యల వల్ల చిరుతపులు లాంటి వన్యప్రాణులు మన ప్రాంతంలోకి చొరబడుతున్నాయని, స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అటవీ పెంపకం పై శ్రద్ధ చూపాలని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ - ఆంధ్ర స్వచ్ఛ-దివస్ కార్యక్రమంలో భాగంగా లింగాల మండలకేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలు నుండి మండలస్థాయి అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ, మానవ హారం నిర్వహించి, పచ్చదనం పరిశుభ్రత, క్లీన్లినెస్ డ్రైవ్ యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో లోకేశ్వరరావు, ఈ వో ఆర్ డి ఫ్లోరెన్స్ ఫెబి, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య, లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ సాతుపాటి ప్రసాద్, దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీవో గంగరాజు ,వెలుగు ఏపీఎం రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మండలకార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల మున్సిపాలిటీకి అవార్డు తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

## మున్సిపాలిటీలోని చెత్తను కలిసికట్టుగా ఊడ్చి పారేద్దాం - మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్





పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరి శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని, కలిసికట్టుగా మున్సిపాలిటీ లోని చెత్తను ఊడ్చిపారేద్దామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు గాంధీ సర్కిల్ సమీపంలో స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మున్సిపల్ కమి షనర్ రాముడు చైర్మన్ వరప్రసాద్‌లు, కౌన్సిలర్లు, సచివాలయం సిబ్బం ది, మెప్మాసిబ్బందితో కలసి ప్రమాణం చేయించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా కొన్ని వీధులను పరకలు చేత పట్టి శుభ్రం చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛత పరిశుభ్రత పచ్చదనం అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ప్రతి ఒక్కరు చెత్త బండికి అందించాలన్నారు. పనికిరాని వస్తువులను, కుళ్ళిపోయిన కూరగాయలు , పనికిరాని పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బండికి అందించాలన్నారు. ఈ సంవత్సరం కూడా పులివెందుల మున్సిపాలిటీకి అవార్డు తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల మధు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు

# యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన గౌతమ్ డిగ్రీ కాలేజ్

## కరెస్పాండంట్ గౌతమ్ కుమార్ రెడ్డి





బద్వేల్, మేజర్‌న్యూస్ : యోగివేమన యూనివర్సిటీ విడుదల చేసిన 1,3,5వ సెమిస్టర్ ఫలితాలలో బద్వేల్ పట్టణంలోని చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ గౌతమ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మూడవ సెమిస్టర్ బి.యస్సి.హెూనోర్స్ బోటనీ విభాగం లో పి.కళ్యాణి 9.7/10 ఎస్.జి.పి.ఏ, పి.స్వాతి 9.7/10 ఎస్.జి.పి.ఏతో టౌన్ 1ఫస్ట్ సాధించారు. అంతేకాకుండా 30 మందికి పైగా విదార్థులు 9.0 ఎస్.జి.పి.ఏ సాధించారు. మూడవ సెమిస్టర్ బి.యస్సి కంప్యూటర్ సైన్స్ విభాగం లో కె.శ్రీవర్షిత 9.55/10 ఎస్.జి.పి.ఏ, మొదటి సెమిస్టర్ బి.యస్సి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఎస్.చెన్నకేశవులు 9.5/10 ఎస్.జి.పి.ఏ మొదటి సెమిస్టర్ బి.యస్సి బోటనీ హెూనోర్స్ నందు పి. లక్ష్మిదేవి 9.5/10 ఎస్.జి.పి.ఏ ఎస్.కె. మహీన 9.5/10 ఎస్.జి.పి.ఏ మరియు ఎస్. శిరీష 9.5/10 ఎస్.జి.పి.ఏ. మూడవ సెమిస్టర్ బి.యస్సి కంప్యూటర్ సైన్స్ విభాగంలో జి. పీరమ్మ 9.4/10 ఎస్.జి.పి.ఏ, మూడవ సెమిస్టర్ బి.యస్సి బోటనీ హెూనోర్స్ విభాగంలో ఎ. నాగ మల్లేశ్వరి 9.4/10 ఎస్.జి.పి.ఏ, జి.సాహితి 9.4/10 ఎస్.జి.పి.ఏ ఐదవ సెమిస్టర్ బిఎస్సీ బిజెడ్‌సి విభాగంలో ఎన్. చైతన్య కుమారి 9.35/10 ఎస్.జి.పి.ఏ, మూడవసెమిస్టర్ బి.కాం. కంప్యూటర్ హెూనోర్స్ కంప్యూటర్ సి.ఎ. నందు వి. శ్రీను 9.25/10 ఎస్.జి.పి.ఏ.ను విద్యార్థినీ విద్యార్థులు సాధించారు అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీకరెస్పాండంట్ మన్యం గౌతమ్ కుమార్ రెడ్డి పాల్గొని అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యా ర్థులను అభినందించారు. ఈ ఫలితాలవిజయానికి కారకులైన ప్రిన్సి పాల్ ఎం.నరసింహులు, కే.వెంకటేశ్వర్లు, ఎం.నగేష్, ఎం.వెంకట రమణ, టి.వెంకట సుబ్బయ్య, ఎన్.జయరాజు , వి.నర్సింహా మరియు ఇతర అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

# కోన గవేశ్వర స్వామి క్షేత్రంలో టిడిపి నాయకుడు వెంకట్రామిరెడ్డి ప్రత్యేక పూజలు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా,పులివెందుల మండలం ఈ కొత్తపల్లి పంచాయతీ, మొట్నూతలపల్లి గ్రామం లొ వెలసిన స్వయంభు శ్రీ కోన గవేశ్వర స్వామి క్షేత్రం నందు శనివారం రోజున జరుగుతున్న ధ్వజస్థంభం, నంది విగ్రహం, పార్వతి దేవి, ఆంజనేయస్వామి, కుమారస్వామి, నవగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ పులి వెందుల ఇన్చార్జి వెంకట్రామిరెడ్డి బ్రాహ్మణ పల్లి శివ క్షేత్రంలో క్రిష్ణ మందిరం నిర్మాణం కోసం త్వరలో శంకుస్థాపన కార్యక్రమానికి సంకల్పించి నందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు ఆలయ పెద్దలు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

### రామాపురం మండలంలో ఇంకుడు గుంత ప్రారంభోత్సవం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రామాపురం మేజర్‌న్యూస్: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రామాపురం మండలం, నల్లగుట్టపల్లిలో ఇంకుడు గుంతను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వర్షపు నీరు వృధాగా పోకుండా ప్రతి నీటి బొట్టు ఇంకుడు గుంతల ద్వారా భూమిలో ఇంకిపోయి నీటిమట్టం పెరిగేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో ఇంకుడు గుంతల నిర్మించి భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీరు ఇంకుడు గుంతల ద్వారా భూమిలో ఇంకిపోయే విధంగా చూడాలన్నారు. ఇలా చేయడం వల్ల భూమిలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందన్నారు. రామాపురం మండలంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విస్తృత పర్యటన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం విస్తృత పర్యటన చేశారు. మండలంలోని నల్లగుట్టపల్లి బీసీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ గుడి భూమి పూజలో పాల్గొని మండలం నుండి యువత సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. స్థానికంగా ఉన్న కస్తూరిబాయి పాఠశాల ఆవరణలోని నిర్మాణంలో ఉండి ఆగిపోయిన భవన నిర్మాణాన్ని పరిశీలించి బీసీ కాలనీలో ఇంకుడు గుంతను ప్రారంభించారు. అనంతరం శుద్ధ మల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లెలో బండి అన్నయ్య కుమార్తె వివాహ సందర్భంగా ఆమెను ఆశీర్వదించారు. అదే గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బొమ్మిశెట్టి కిరణ్ ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. తదనంతరం అదే గ్రామంలో ఎం.ఎల్ వెంకట్రామిరెడ్డి పిలుపుమేరకు తన ఇంటి లో తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం కుమ్మరపల్లి గ్రామం లో రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందిన దగ్గుపాటి పెద్ద రెడ్డయ్య మృతదేహానికి నివాళులర్పించి గాయపడిన పెద్ద రెడ్డయ్య భార్యను పరామర్శించి ఆమెకు మెరుగైన వైద్యం చేయించడానికి తన వంతు సహకారం అందిస్తానని చంద్రన్న భీమా వీరికి వర్తిస్తుంది 15 రోజుల లోపల క్లెయిమ్ చేయాలని ఆ గ్రామ నాయకులు ప్రదీప్ కుమార్ రెడ్డి కోటిరెడ్డి లకు సూచించారు. ఆయన వెంట అన్నమయ్య జిల్లా డ్వామా పి డి వెంకటరత్నం, డ్వామా ఏపీడి, అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ, రామాపురం ఎంపీడీవో జాషువా రామాపురం తాసిల్దార్ రామాంజనేయులు, ఏపీవో పెంచలయ్య మండల టిడిపి నాయకులు పప్పిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, గాలివీటి సురేందర్ రెడ్డి, మార్పూరి చెన్న కృష్ణారెడ్డి, దేవదర్శన్ రెడ్డి, డేరంగుల శీను డాక్టర్ శీను చెన్నూరు బాబు కదరప్ప నాయుడు, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా ఆజాం తదితరులు పాల్గొన్నారు.

# పకీరుపల్లి ఎస్సీ కాలనీలో ప్రతిరోజు మంచినీరు ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి



కడప సిటీ, మేజర్‌న్యూస్ : కడప నగరంలో 12వ డివిజన్ పకీరుపల్లి ఎస్సీ కాలనీలో ప్రతిరోజు మంచినీరు కార్యక్రమాన్ని శనివారం కడప నగర ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు కడప నగరంలో మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఈరోజు ప్రతిరోజు మంచినీరు కార్యక్రమానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఎస్సీ కాలనీలో పేదలకు మంచి నీటి సౌకర్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. కడప నగరంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూస్తానని ఆమె తెలిపారు. మంచినీటిని వృధా చేయకుండా ప్రజలు పొదుపుగా వాడుకోవాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరెడ్డితో పాటు 12వ డివిజన్ ఇంచార్జి మణి భూషణ రెడ్డి, 8వ డివిజన్ ఇన్చార్జ్ మైనం మల్లికార్జున తెలుగు దేశం పార్టీ నాయకులు గంగిరెడ్డి , వీరయ్య , సుబ్బరాయుడు, హుస్సేన్, వెంకట రాజు, రమణా రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కలియుగ దైవం వెంకటరమణని కళ్యాణం కమనీయం

### కళ్యాణోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు

### బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం





పులివెందుల, మేజర్‌న్యూస్ : వెందుల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటరమణుని కళ్యాణం బ్రహ్మోత్సవాలలో భాగంగా కమనీయంగా నిర్వహించారు. బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పురోహితులు వరదాచార్యులు శ్రీదేవి భూదేవి వెంకటరమణుని కళ్యాణమంత్రోత్సవాలతో కన్నులపండువగా కళ్యాణాన్ని జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్ల కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం మధ్యాహ్నం బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భోగి రెడ్డి బ్రదర్స్ చంద్రబాబు రెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రహల్లాద రెడ్డి, ఇంద్ర కిరణ్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థిని మూడు బంగారు పథకాలు సాధించిన ఘనత



రైల్వే కోడూరు (రూరల్), మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎస్ అఫ్రీన్ ఫస్ట్ బైపిసి విశ్వవిద్యాలయ స్కేటింగ్ ఛాంపియన్షిప్లో నూరు మీటర్లు, వెయ్యి మీటర్ల స్కేటింగ్ విభాగాల్లో మూడు బంగారు పథకాలు గెలుచుకొని ఫిబ్రవరి 24 25 26 తేదీల్లో మధ్యప్రదేశ్ లో జరుగునున్న అఖిల భారత సాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల మాట్లాడుతూ ప్రతిభను విద్యతో పాటు క్రీడలలో చూపించాలని ఆయన అన్నారు . విద్య తో పాటు క్రీడల్లో కూడా పట్టుదల, క్రీడల్లో కూడా ప్రతిభను కనపరచాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్లు పి శ్రీనివాసులు అడపాల శివకుమార్ ఫిజికల్ డైరెక్టర్ పుల్లారావు పాల్గొని అఫ్రీన్ కు జాతీయ పోటీలలో మరింత గొప్ప విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

# స్వాతి నక్షత్రం సందర్భంగా నరసింహుడికి విశేష పూజలు..!



బద్వేల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బద్వేల్ నియోజక వర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం నందు మాఘ మాసం ఆరంభంతో మూడవ శనివారం సందర్భంగా స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వయంభు నంసింహ స్వామికి ప్రత్యేక అభిషేకం అనంతరంస్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం నరసింహస్వామి మూలవిరాటికి పలు రకాల పూలతో ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి అభిషేక పూజాది కార్యక్రమాలను పలువురు ప్రముఖులు వీడియో కాల్ ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు,తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ బుధవారం రోజున స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రావణి స్వామి గారికి ప్రత్యేక అభిషేకం కలదు కానీ ఈ అభిషేకంలో పాల్గొనదల్చిన భక్తులు ఉదయం 5:30 గంటలు చేరుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు, స్వాతి నక్షత్రంలో స్వామివారి అభిషేకంలో పాల్గొనడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, ఋణ బాధలు తొలగిపోతాయని మనసు మమత మనశాంతి ప్రశాంత ఉంటుందని ప్రగాఢ నమ్మకం,వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నదాన కైంకర్యం నిర్వహించిన వారు మన్యం భాస్కర్ రెడ్డి ధర్మపత్ని రమాదేవి, స్వామి పుష్ప అలంకరణ కైంకర్యం నిర్వహించిన వారు మునగ చలమయ్య కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.



# తొర్రివేములలో విద్యుత్ షాక్‌తో రైతు మృతి



జమ్మలమడుగు (మైలవరం)మేజర్ న్యూస్ : మైలవరం మండల పరిధిలోని తొర్రి వేముల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. తొర్రి వేముల గ్రామానికి చెందిన దాసన్న గారి తిమ్మయ్య వయసు 35 సంవత్సరాలు తండ్రి దాసన్న గారి పకీర, భార్య పేరు దాసన్న గారి లక్ష్మి కొడుకు మహి, కూతురు మృదుల ఇద్దరు పిల్లలు కలరు. తిమ్మయ అనే రైతు శనివారం ఉదయం పొలానికి నీళ్లు కట్టేందుకు వెళ్లి మోటర్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందాడు. అని ఈ విషయం తెలుసుకున్న మైలవరం ఎస్సై సి. శ్యామ్ సుందర్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు అని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక లావాదేవీలపై వెలుగు కార్యాలయంలో శిక్షణ

ఏపిఎం వసుంధరా దేవి



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు మండలంలోని వెలుగు కార్యాలయం ఆధ్వర్యంలో ఆర్థిక లావాదేవీలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రైల్వేకోడూరు ఏపిఎం వసుంధర దేవి అన్నారు. శనివారం రైల్వేకోడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో గత మూడు రోజులుగా ఆర్థిక లావాదేవీలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సంబంధిత సీసీలు, సిబ్బంది యానిమేటర్లు, ఎన్ ఎల్ ఆర్ ఎం ద్వారా ఆర్థిక లావాదేలపై శిక్షణ కార్యక్రమాన్ని మూడు రోజులు నిర్వహించినట్లు వారి తెలిపారు. ముఖ్యంగా తీసుకున్న నగదు సక్రమంగా కట్టే విధి విధానాలను తెలుసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హరిబాబు నారాయణ రవిచంద్ర మహేష్ రామచంద్రారెడ్డి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

– కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి వెల్లడి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక ఒంటిమిట్టపల్లె నందు స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా శనివారం ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు తడిచెత్త పొడిచెత్తపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.అంతేకాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాల బారిన పడకుండా ఉండాలని సూచించారు.చెత్తను రోడ్లపైన ఇంటి పరిసర ప్రాంతాల్లో వేయడం వల్ల రోగాలు వస్తాయని చెత్తను చెత్తకుండీల వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపల్ డాక్టర్ కే.సతీష్ బాబు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అరుణ్ కుమార్ రెడ్డి,అధ్యాపకులు అమరేశ్వర్,మంజు బాలాజీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర మా బాధ్యత

కోడూరు రేంజర్ శ్యాంసుందర్



**రైల్వే కోడూరు (రూరల్ )మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు పట్టణంలోని అన్ని అటవీ శాఖ సంబంధిత సిబ్బంది ద్వారా స్వచ్ఛ ఆంధ్రను ప్రత్యేక లక్ష్యంగా పనిచేస్తున్నామని రైల్వే కోడూరు అటవీ శాఖ అధికారి పిఏ శ్యాంసుందర్అన్నారు.శనివారం స్థానిక రైల్వేకోడూరు అటవీశాఖ అధికారి కార్యాలయ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దేశ చరిత్రలో ఆంధ్రాను ప్రధాన లక్ష్యంగా పనిచేసేందుకు శ్రీకారం చుట్టినట్లు రేంజర్ శ్యాంసుందర్ తెలిపారు. రైల్వే కోడూరు లోని అటవీశాఖఆధ్వర్యంలోపలుచోట్లపరిసరాలనుశుభ్రంచేసి ఆ కార్యక్రమానికి ప్రకటిస్తున్నట్లు డేంజర్ శ్యాంసుందర్ తెలిపారు. రానున్న రోజుల్లో అటవీ క్షేత్రస్థాయిలోఉన్నపరిసరాలను పరిశుభ్రం చేస్తామని రేంజర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలోప్రతిజ్ఞచేభూనినారు.కార్యక్రమంలోడిప్యూటీరేంజర్ గురవయ్య, ఎఫ్‌బిఓలు జనార్ధన్ నాయక్, పుల్లన్న తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యారంపల్లి గ్రామంలో వెలసిన అక్క దేవతలకు పూజలు: మంగిరి బాలకృష్ణ

**కేవీ పల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేవీ పల్లిమండలంలోని గ్యారంపల్లి కొత్తపల్లెలో వెలిసిన అక్కదేవతలకు శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మాఘమాసం సందర్భంగా ఏటా కొత్తపల్లెలో అక్క దేవతల పూజలు నిర్వహి స్తారు. శుక్రవారం సాయంత్రం పిల్లనగ్రోవి, డప్పు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ప్రతి మలను ఊరేగించారు. ఆలయంలో అక్క దేవతలకు అభిషేకం నిర్వహించి, పుష్పాలతో విశేషాలంకరణ చేశారు. గ్యారంపల్లి గ్రామపంచాయతీ మరియు



చుట్టుపక్కల గ్రామపంచాయతీల నుంచి వందలాది మంది ప్రజలు ఆలయం వద్ద కు వచ్చి రాత్రంతా జాగారంతో భజన కార్య క్రమాలు నిర్వహించారు. అక్కదేవతలకు మొక్కుకున్న మొక్కులు తీర్చినందుకుగాను కొంతమంది దాతలు భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం మాఘమాసంలో ఇలా కార్యక్రమం చేయడం ఆనవాయితీగా వస్తుంది అని గుడి నిర్మించిన మంగిరి బాలకృష్ణ తెలియజేశారు. గుడి అభివృద్ధికి ప్రభుత్వం సహాయం అందించాలని కోరు కుంటున్నారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, కుమారి, పూజారి రామచంద్ర, చుట్టుపక్కల గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# విరగపూసిమామిడి పూత



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** చిత్తూరు తిరుపతి అన్నమయ్య కడప జిల్లాలలో మామిడి చెట్లలో పూత విరగ పూసింది. గత నెల 30వ తేదీ వరకు మామిడి చెట్లలో పూత రాకపోవడంతో రైతులు వ్యాపారస్తులు దిగులుపడ్డారు. గత నెల వరకు మబ్బులు కమ్ముకోవటం గాలిలో తేమశాతం ఎక్కువగా ఉండటం చలిగాలులు ఎక్కువగా ఉండడం తో మామిడి పూతకు వాతావరణం సహకరించలేదు. ఫిబ్రవరి 1 నుండి ఎండలు ఎక్కువగా కాయడంతో గాలిలో తేమ శాతం తగ్గడం చలి గాలులు తగ్గటం తో పూత మొదలైంది .రాను రాను ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మామిడి చెట్లలో పూత తప్ప ఆకులు కనపడటం లేదు. రైతులు వ్యాపారస్తులు చెట్లలోని పూతను చూచి సంతోషిస్తున్నారు . పూత నిలవడానికి మందులను పిచికారి చేస్తున్నారు ప్రతి సంవత్సరం శివరాత్రి నాటికి చిన్న శివలింగం అంతటికాయలు కాస్తుండేవి. ఈనెల 26న శివరాత్రి రానుంది ప్రస్తుతం చెట్ల నిండా పూతలే ఉన్నాయి. ఆకులు కానరావడం లేదు. గత సంవత్సరం పంట తగ్గడంతో మామిడి ధరలు ఆకాశాన్ని అంటాయి. పూత ఇలాగే నిలబడితే కాయలు కాపు కాస్తే ధరలు కూడా గణనీయంగా పడిపోతాయి. ధరలు పడిపోతే పేదవారు కిలోకుబదులు రెండు కిలోలు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం జూలై నుండి కాయలు దిగుబడి రానుంది. నాలుగు జిల్లాలలో సుమారు ఐదు లక్షల ఎకరాలలో మామిడి పంట రానుంది. రాయచోటి పొద్దుటూరు ,నంద్యాల, కడప, రైల్వే కోడూరు, రాజంపేట, తిరుపతి దామలచెరువు చిత్తూరు పుత్తూరు ప్రాంతాలలో మామిడి విక్రయ కేంద్రాలను కొనుగోలును ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తారు ముంబై హైదరాబాద్ బెంగళూరు చెన్నై ప్రాంతాల నుండి వ్యాపారస్తులు ఈ ప్రాంతంలో రెండు నెలల వరకు ఉండి కాయలను కొనుగోలు చేసి లారీలలో వారి ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు. ఇంతేకాక పళ్ళ రసాలు తయారు చేసే ఫ్యాక్టరీ యజమానులు అంటి మామిడికాయలను ప్రత్యేకంగా కొనుగోలు చేసి ఫ్యాక్టరీలకు జ్యూస్ తయారీ లకు పంపుతుంటారు. ఆంటీ మామిడికాయలతో పాటు నీలం, బేనీషా ,మల్లికా ,ఖాదర్, ఇమామ్ పసంద్, కేసరి, దూద్ పేడవంటిరకాలనుఈప్రాంతరైతులు పండిస్తున్నారు.



# ఎన్ని చట్టాలు వచ్చిన అమ్మాయిలపై ఆగని అఘాయిత్యాలు

– గౌతమిపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి – సిపిఐ నాయకులు కృష్ణప్ప,మురళి డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణంలో శుక్రవారం ఉదయం గౌతమి అనే యువతిపైన గణేష్ అనే ప్రేమోన్మాది చేసిన దాడిని సిపిఐ నాయకులు ఖండించారు.సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,మురళిలు మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో మహిళలు పైన,యువతులుపైన ఆఖరికి చిన్న పిల్లలు,ముసలి వారిపైన కూడా వరుసగా దాడులు జరుగుతున్నాయని,గతంలో ఒక పోలీస్ అధికారి అమ్మగారిని



కూడా చంపి పుడ్చే సారని,గౌతమి అనే యువతిపైన జరిగిన దాడి మదనపల్లిలో మొదటిది కాదు,చివరిది కాదని,ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతూనే ఉన్నాయని అన్నారు.యువత ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడానికి మారకద్రవ్యాలు ఒక ప్రధాన కారణమని,మాదకద్రవ్యలు విచ్చలవిడిగా సమాజంలో చలామణి అవుతున్నాయని,చట్టాలను నిష్పక్షపాతంగా అమలు చేయాల్సిన పాలకవర్గాలు తన రాజకీయ ప్రయోజనాల కోసం చట్టాలను నీరు కారుస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన పోలీసు అధికారులు,ప్రజా ఉద్యమకారులపైన పెడుతున్నా, సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఉన్మాదులపైన ఎందుకు పెట్టడం లేదన్నారు.ఇలాంటి ఉన్మాధాలను అరికట్టాలంటే ప్రభుత్వం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ లను చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రెడ్డి,సూరి,నేషనల్ ఫ్లాగ్ ఫైటర్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కులగణనపై ప్రభుత్వానికి మదనపల్లి డిక్లరేషన్ నివేదిక అందజేస్తాం

బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** దేశంలోజరుగుతున్న పరిణామాల దృష్ట్యా భారతీయ సమాజంలో బీసీ ఓబీసీ సగానికిపైగా జనాభా ఉన్నారని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు పేర్కొన్నారు.శనివారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా,ఉద్యోగ అవకాశాల్లో కానీ సమస్త వనరుల అవకాశాల్లో కానీ,15 శాతం మాత్రమే వీరికి ఫలాలు అందుతున్నాయని గుర్తు చేశారు.1950 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రాష్ట్ర కేంద్ర విద్యా,ఉద్యోగ,రంగాలలో వెనుకబడిన ప్రజలు వారి జనాభా నిష్పత్తి ప్రకారం తగు ప్రాతినిధ్యం వాటా అందలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 70 దశకంలోనూ అఖిల భారతస్థాయిలో 90దశకంలోనుమాత్రమే విద్యా ఉద్యోగ అవకా శాలలో 27 శాతం వాటా లభించింది. అయి నప్పటికీ ఆ 27 శాతం కూడా అమలు కాకుండా పది నుంచి 12 శాతం మాత్రమే అమల




వుతు న్నాయని అనేక అధ్యయనాలు వెల్లడించాయన్నారు. ఆంధ్రప్రదేశ్ మురళీధర్ రావు కమిషన్ సూచనల మేరకు విద్యా,ఉద్యోగ రంగాలలో 52 శాతం వాటా కోసం తమిళనాడు ,కర్ణాటక రాష్ట్రాల లో 69 శాతంపైగా రిజర్వేషన్లు ఉన్నాయని,ఆ తంహాలోనే ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేయాలని వీరు కోరారు. ఇందు కోసం బీసీల్లో ఉన్న అన్ని కులాలను ఏకంచేసి రిజర్వేషన్ల వాటా కోసం ఐక్య పోరాటానికి సిద్ధం చేయడానికి బహుజన సేన ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా బీసీల కుల గణన,రిజర్వేషన్ల అంశం పైన రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి మదనపల్లి డిక్లరేషన్ పేరుతో నివేదిక అందిస్తామని తెలియజేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసీ సంఘాల నేతలు హాజరవుతున్నట్లు తెలి పారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్నిబీసీల ముఖ్య నాయకులు విద్యార్థి సంఘాలు మహిళలుపాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బహుజన నాయకులు రాఘవేంద్ర యాదవ్,లక్ష్మీ నారా యణ, కొమ్ము హరిబాబు, మొగల్ సయ్యద్ బేగ్,మావిళ్ళ వెంకటేష్,మనోహర్ రెడ్డి,మెట్రో భాను,నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# దూరదర్శిని సృష్టికర్త గెలీలియో



కాశినాయన, మేజర్‌న్యూస్: దూరదర్శిని సృష్టికర్త గెలీలియో పుట్టిన రోజు సందర్భంగా కాశినాయన బి.కోడూరు మండలం మేకవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో గెలీలియో గారి చిత్రపటాన్ని పిల్లలకు పరిచయం చేయడం జరిగింది. సైన్స్ రంగంలో గెలీలియో చేసిన ప్రయోగాలను వాటి యొక్క ఉపయోగాలను సమాజానికి ఆయన అందించిన సేవలను విద్యార్థులకు వివరించడం జరిగిందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.డి. దేవదత్తం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటలీలోని పీసా నగరంలో జన్మించిన గెలీలియో గెలీలి భౌతిక శాస్త్రవేత్త, గణితజ్ఞుడు, భౌగోళిక శాస్త్రవేత్త, తత్వవేత్త, దూరదర్శినిని కనుగొని వాడుకలోనికి తెచ్చిన గొప్ప మేధావి అని తెలియజేశారు. ఎన్నో మూఢనమ్మకాలని శాస్త్రవాదనలద్వారా, ప్రయోగాల ద్వారా తొలగించాడు. ఎన్నో ఖగోళ రహస్యాలను ఛేదించాడు. బృహస్పతి, శని గ్రహాల ఉపగ్రహాలను దూరదర్శిని ద్వారా చూపించాడు. నికోలస్ కోపర్నికస్ ప్రతిపాదించిన సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ధృవీకరించి బలపరిచారు. సూర్యుడే కేంద్రమని సూర్యుని చుట్టే భూమి తిరుగుతూ ఉందని తెలయ పరచిన గొప్ప మేధావని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ గారు, గణిత ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, సైన్స్ ఉపాధ్యారాలు ఉమా, తెలుగు పండితులు, బి కోడూరు మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కొండయ్య, శాంత కుమారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాదయాత్ర శివ స్వాములకు అల్పాహార భిక్ష ఏర్పాటు

**రెడ్డి సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.జి. సతీష్ రెడ్డి**



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పాదయాత్ర శివ స్వాములకు స్వాములకు అల్పాహారం బిక్ష ఏపీ రెడ్డి సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.జి. సతీష్ కుమార్‌రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం కడప జిల్లా పులివెందుల మండలం కోతి సమాధి దగ్గర నుంచి ముద్దనూరు జమ్మలమడుగు మీదగా శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా ఈరోజు ఉదయం బయలుదేరారు వారికి ఏపీ రెడ్డి సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జి. సతీష్ కుమార్ రెడ్డి వారి పాదయాత్రలో పాల్గొని వారికి ఉదయం అల్పాహార భిక్ష ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని ఆ శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

# లాభాల బాటలోకి బిఎస్ఎన్ఎల్ హర్షించదగ్గ విషయం

**జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు పి సుష్మ**



వేంపల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ దాదాపు 17 ఏళ్ల తర్వాత తిరిగే లాభాల్లోకి రావడం కేంద్ర ప్రభుత్వం యొక్క సమర్ధతను తెలియజేస్తోందని జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు సుష్మా అన్నారు. గత 11 సంవత్సరాలుగా బిఎస్ఎన్ఎల్ ను కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తున్నారనే విష ప్రచారాన్ని ఇకనైనా ప్రతిపక్ష పార్టీలు మానుకొని నిర్మాణాత్మక విమర్శలు చేయాలని తెలిపారు. అలాగే తీవ్ర సంక్షోభంలో ఉన్న విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఈ మధ్యకాలంలో 11500 కోట్ల ఆర్థిక ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో ఈ ఉక్కు కర్మాగారాన్ని కూడా లాభాల బాటలోకి నడిపేందుకు ఈ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# పుట్లూరు నారాయణమ్మ నేత్రదానం ఇద్దరు అంధులకు వెలుగు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన పుట్లూరు నారాయణమ్మ (80 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారులు వెంకటరామి రెడ్డి, అంకాల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, కుమార్తె ఈశ్వరమ్మ, కోడళ్ళు లక్ష్మీదేవి, అరుణ, శ్రీలత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులకు సమాచారం ఇవ్వడంతో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా బంధువులు, సన్నిహితులు ఎవరైనా మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయదలచిన వారు 9866727534,7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి నేత్రదానం సేకరించి చూపు కోల్పోయి అంధత్వంతో బాధ పడుతున్న అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం ప్రతి కుటుంబ ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డిష్ వెంకట రెడ్డి, రామ్ నాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలి

**ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు**




చెన్నూరు మేజర్‌న్యూస్ : ప్రతి ఇంట్లో తడి,పొడి చెత్తను వేరు చేసి రిక్షాలో వేసి చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు అన్నారు.శనివారం చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని ప్రజలకు ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణలో భాగంగా చెత్తను తడి,పొడి,హానికారక చెత్తగా వేరు చేసి ఇవ్వడం పైన ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే ప్రజలు,ఉద్యోగులతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించి.స్థానిక బస్టాండ్ వద్ద మానవ హారంగా ఏర్పడి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం (ఎస్ డబ్ల్యూ పి సి )లో చెత్త ఏ విధంగా ప్రక్రియ చేస్తారో కూడా ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీ ఎల్ పి ఓ విజయ భాస్కర్, ఇఓపిఆర్డి సురేష్ బాబు,మెడికల్ ఆఫీసర్ చెన్నారెడ్డి,ఏపీఎం వెంకటేష్,వెలుగు సీసీలు, ఐసీడీఎస్ సూపర్వైజర్ గుర్రమ్మ, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది,చెన్నూరు 1,2,3 సచివాలయాల సిబ్బంది,డ్వాక్రా మహిళలు,అంగన్వాడీ కార్యకర్తలు,పారిశుధ్య సిబ్బంది, ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లు రవాణా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన కలసపాడు ఎస్సై ఘనమద్దిలేటి**



కలసపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఘన మద్దిలేటి పేర్కొన్నారు. శనివారం కలసపాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఎస్సై ఘన మద్దిలేటి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నీతి నిజాయితీగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఆటో డ్రైవర్ లు వాహనాలకు ఆటోలకు రికార్డులు లైసెన్సు కలిగి ఉండాలని లేని చో చర్యలు తప్పవని. ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఆటో డ్రైవర్లు నీతి నిజాయితీగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడప కూడదని, ప్రతి ఆటోడ్రైవర్లకు ఆయన రికార్డులు లైసెన్స్ కలిగి ఉండాలని లేనిచ చర్యలు తప్పవని మరియు ఆటోలలో అధిక లోడు వేసుకొని అతివేగంగా పోయి ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రోడ్డుకు అడ్డంగా ఆటోలు పెట్టడం బస్సుల వెంట పడటం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని,ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది, మండలంలోని ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# వైవీయూలో స్వచ్ఛ ఆంధ్ర

**విద్యార్థులు అధికారుల ప్రతిజ్ఞ**



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ అంధ్ర కార్యక్రమాన్ని యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలలో విద్యార్థులు స్వచ్ఛందంగా పరిసరాలలో ఉన్న చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి, కుల సచివులు ఆచార్య పి పద్మ, ప్రొద్దుటూరు వైవియు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జయరామిరెడ్డి విద్యార్థులతో కలిసి శ్రమదానం చేసి విద్యార్థులలో స్వచ్ఛ స్ఫూర్తిని నింపారు. ప్రతి నెల మూడో శనివారం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం ఒక ఉన్నత సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని మనమంతా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. వై వి యు అధికారులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అకడమిక్ విభాగ డీన్ ఆచార్య చంద్రఓబుల రెడ్డి, సమన్వయకర్త డాక్టర్ వెంకట రామిరెడ్డి, ప్రజాసంబంధాల విభాగ సంచాలకులు డాక్టర్ పి సరిత, విశ్వవిద్యాలయ విద్యార్థు లు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ల పిఓలు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మరాఠీ సేవా సంగ్ బైక్ ర్యాలీ

కడప మేజర్‌న్యూస్: ఛత్రపతి శివాజీ జయంతిని విజయవంతం చేయాలని,ప్రజలకు ఛత్రపతి శివాజీ ప్రత్యేకత పై అవగాహన కల్పించేందుకు ఛత్రపతిశివాజీ మరాఠా సేవా సంఘ్, ఛత్రపతి శివాజీ సంస్థ నిర్వా హకు లు భారీబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకుని ఈనెల16వ తేది ఉదయం 7గంటలకుశోభాయాత్ర కడప బిల్టప్ దగ్గర ఉన్న మాతా అంభా భవాని దేవస్థానం మహా రాష్ట్ర మఠం నుండి ప్రారంభం అవుతుందని ఛత్రపతి శివాజీ మరాఠా సేవా సంఘ్, మరియు ఛత్రపతి శివాజీ సంస్థనిర్వాహకులు తెలిపారు. ఈశోభాయాత్ర 2వ గాంధీబొమ్మ, గోకుల్ లాడ్జి, 7 రోడ్స్, యన్.టి.ఆర్. సర్కిల్, కోటి రెడ్డి సర్కిల్, కాగితాలపెంట, నభీకోట్, మరారివీధి మీదుగా మతాఅంభా భవాని దేవస్థానం మహరాష్ట్ర మఠం నందు యాత్ర ముగింపు జరుగుతుందన్నారు.ప్రతిఒక్కరూ ఈ శోభాయాత్ర లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు..

# చెత్త దిబ్బలు తొలగింపు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని శివాలపల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని హరిజనవాడ మెయిన్ రోడ్డు పై ఉన్న దిబ్బలను జేసీబీతో సచివాలయ సిబ్బంది, సర్పంచ్, పోలీసుల సహకారంతో చెత్త దిబ్బలను తొలగించారు. అంతేకాకుండా ప్రజలకు ఇంటి ఇంటికి చెత్త సేకరణలో భాగంగా చెత్తను తడి, పొడి,హానికారక చెత్తగా వేరు చేసి ఇవ్వడం పై అవగాహన కల్పించారు.అలాగే ప్రజలు,ఉద్యోగులతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కిరణ్ మోహన్ రావు, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలల్ మహారాజ్

- ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు - పాల్గొన్న కడప ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి





వేంపల్లి, మేజర్‌న్యూస్: బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలల్ మహారాజ్ అని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లి మండలంలోని బక్కన్న గారి పల్లె గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన సంత్ శ్రీ సేవాలల్ మహారాజ్ ఆలయాన్ని సందర్శించారు. శనివారం సంత్ శ్రీ సేవాలల్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం. హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా సేవలాల్ మహారాజ్‌ను భావిస్తారని ఆయన అన్నారు. సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారనీ వీరిలో ఫేరి ఫర్ ఒకటి పేరి అనగా ఆంగ్లేయులు, ఇస్లామ్ పై యుధం చేయడం ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం మొదలైన ఎన్నో గొప్ప పనులు ఆయన చేశారన్నారు.సమాజం యొక్క ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సమాజం కోసం అనేక సంస్కరణలు చేసి అహర్నిషలు సమాజం కోసం కృషి చేసారని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ యొక్క జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని ఎంపీ అవినాష్ రెడ్డి కీర్తించారు. అనంతరం బకన్నగారిపల్లె గ్రామంలో ఉన్న వైఎస్ఆర్సిపి కార్యకర్త పక్షవాతం వచ్చి 7 నెలలుగా మంచంలో ఉన్న ఆవుల మహేష్‌ను ఎంపీ పరామర్శించారు. కుటుంబ సభ్యులను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు.వచ్చే వారంలో హైదరాబాదుకు తీసుకొని రావాలని మెరుగైన వైద్యం చేయిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వేంపల్లి జెడ్పిటిసి సభ్యులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, వేంపల్లి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, బక్కన్నగారి పల్లె సర్పంచ్ మల్లయ్య, ఎంపీటీసీ వరాలమ్మ, మాజీ సర్పంచ్ బయన్న, నాగసుబ్బయ్య రమేష్ నాయక్, శ్రీను నాయక్ వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శ్రీ జీ.వి. సూరారెడ్డి, శ్రీమతి గజ్జల లక్ష్మికళ గార్ల కుమారుడు అఖిల్ రాజీవ్ రెడ్డి, రజినీ వివాహానికి భూమిరెడ్డి ఎమ్మెల్సీ రామ గోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యఅతిథి ఉమాదేవిని వివాహ బంధుమిత్రులు ప్రత్యేక ఆహ్వానం పలికారు అనంతరం నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనది వారికి తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలో వివాహ బంధుమిత్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : సీఐ పురుషోత్తం రాజు

చెన్నూరు, మేజర్‌న్యూస్ : భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని సీఐ పురుషోత్తం రాజు అన్నారు.రహదారి భద్రతా వారోత్సవాలు 2025 ను పురస్కరించుకొని శనివారం మండలంలోని రామనపల్లి గ్రామంలో విద్యార్థులు, అధికారులతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని,అతివేగం అనర్థదాయకమని,మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు.ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు.ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సీఐ సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి రహదారి నియమాల పై ప్రతిజ్ఞ




చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ -2 సునీత,సిఆర్పి గురయ్య,పంచాయతీ కార్యదర్శి గురువేశ్వర రావు,స్థానిక నాయకులు వేల్పుల సుబ్రహ్మణ్యం,మన్నూరు అక్బర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం

## జడ్పీ సీఇఓ ఓబులమ్మ



వేంపల్లె, మేజర్ న్యూస్: పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని జిల్లా జడ్పీ సిఇఓ ఓబులమ్మ అన్నారు. శనివారం స్థానిక అమ్మవారిశాల వీధిలో స్వచ్ఛఆంధ్ర, స్వర్ణఆంధ్ర కార్యక్రమ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో పెరుకుపోయిన వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఆమె మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ కుళాయమ్మ, ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ అధికారి సుబ్బారెడ్డి, ఏఓ సోమశేఖర్ రెడ్డి, సిబ్బంది రఘునాథ్ రెడ్డి, మల్లికార్జున, వార్డుసభ్యుడు అంజీ, డ్వాక్రా మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛత మనందరి బాధ్యత.. స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇద్దాం..

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను సాధించుకుందాం- పులివెందుల ఇస్లాంపురం బడిలో “స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర” ఎక్సైజ్ సి.ఐ. ఎల్.చెన్నారెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ స్వచ్ఛత మనందరి బాధ్యత కావాలి, మనమంతా స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇచ్చి.. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ను సాధించుకుందామని ఎల్,చెన్నారెడ్డి, ఎక్సైజ్ సి.ఐ., పులివెందుల పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర’లి భాగంగా ఇస్లాంపురం పులివెందుల జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు లి”బండి సుధాకర్ రెడ్డి”లి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత కార్యక్రమం లో పులివెందుల లి”ఎక్సైజ్ శాఖ సి.ఐ. ఎల్.చెన్నారెడ్డి ఎస్.ఐ.యస్.రామ ప్రసాద్”లి లు ముఖ్య అతిధులు గా పాల్గొని మాట్లాడుతూ.. స్వచ్ఛత సాధనకై ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో లిప్రతి నెలా మూడో శనివారంలి తప్పనిసరిగా లి”స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర”లి కార్యక్రమాన్ని అమలు చేయాలని తెలిపారు. ప్రాంగణంలో ని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక, ఉన్నతపాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, హెల్త్ వర్కర్స్ లకు స్వచ్ఛత యొక్క ప్రాధాన్యత ను వివరిస్తూ.. ఆరోగ్యం మనమంతా ఉండాలంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛత ను పాటించాలని, దానిలో భాగంగా వ్యక్తిగత, పాఠశాల,ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉండాల్సిన పరిస్థితి ఎంతో ఉందన్నారు..అందుకు విద్యార్థులు విధిగా తరగతి గదులు, పాఠశాల ఆవరణం, పరిసరాల పరిశుభ్రతగా ఉంచాలని,పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంచాలని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని, చెత్త నిల్వలను శుభ్రపరచి, తిరిగి ఆ ప్రదేశంలో వ్యర్థాలు వేయకుండా చూడాలని తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా మనకు మున్సిపాలిటీ వారు సప్లై చేసిన రెడ్, గ్రీన్ డస్ట్ బిన్ లను ఉపయోగించాలని, చెత్తను మూడు రకాలుగా వేరు చేసేలా అవగాహన కల్పించారు..చెత్త ఏది వృధా కాదని వాటిని తిరిగి రీ సైక్లింగ్ చేసి కంపోస్ట్ తయారీ చెయ్యవచ్చు అన్నారు..ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ “పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ వాడకం పై నిషేధాన్ని అమలు పరుస్తామని,మరుగుదొడ్ల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ఆయాలతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలన్నారు..విద్యార్థులు ప్రదర్శించిన ప్లే కార్డులు, స్లోగన్స్ అందరిని ఆకట్టుకున్నాయి.. చివరి లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో “స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర “ ప్రతిజ్ఞ ను చేయడం జరిగింది.. లిఈ కార్యక్రమం లో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లు ఆంజనేయులు, ప్రసాద్ ,జగదీష్, మల్లికార్జున రెడ్డి లు ,పాఠశాల ఉపాధ్యాయులు సనావుల్లా, లతీఫ్, యూనస్,ఇక్బాల్, శ్రీదేవి, లలిత, హుస్సేన్ బి, ఫిర్దోస్ జహాన్,షాహీనా, అంగనవాడీ టీచర్స్ బాను, హెల్త్ వర్క్స్ మేఘనా, లక్ష్మీదేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చాపాడు ఆటో డ్రైవర్స్‌కు అవగాహన సదస్సు

ఎస్సై చిన్న పెద్దయ్య



చాపాడు మేజర్ న్యూస్ : చాపాడు మండల హెడ్ క్వార్టర్ నాలుగు రోడ్ల చౌరస్తాలో శనివారం ఎస్సై చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చిన్న పెద్దయ్య మాట్లాడుతూ ఆటోలను నడుపుతున్న ఆటో డ్రైవర్లు మద్యం సేవించి ఆటో నడప రాదని . సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని. ప్రతి వాహనానికి ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ తో పాటు పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని. మోటార్ వెహికల్ యాక్ట్ విధులు తప్పకుండా పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్స్ యూనిఫారం తప్పక ధరించాలని ఎస్సై చిన్న పెద్దయ్య హెచ్చరించారు.

## అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండల పరిధిలోని పందిళ్ళ పల్లెలో వెలసిన శ్రీ భోగాధమ్మఆలయంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్సార్‌సీపి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం పందిళ్ళ పల్లె గ్రామ శివారులో నూతనముగా నిర్మించిన ఆలయంలో శ్రీ భోగాధమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు, వారికి పూర్ణకుంభముతో స్వాగతం పలికారు, కాగా వారు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, కాయ కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నేతలు వారిని ఘనముగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఉత్తమ రెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి విజయేంద్ర రెడ్డి, స్థానిక నాయకులు శివకుమార్ రెడ్డి సురేంద్ర రెడ్డి జిలాన్ భాష ,కమల్ భాష ,బషీర్ నజీర్, మర్రి సుబ్బన్న, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విజయవాడలో మర్యాదపూర్వకముగా కలిసిన కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, పలు అంశాలపై చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అంశాలపై ముఖ్యమంత్రికి వివరించారు. కమలాపురం నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తప్పకుండా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఇంటర్వ్యూలకు హాజరు కావాలి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరూ ఈనెల 18వ తేదీన ఇంటర్వ్యూకు హాజరుకావాలని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు జమ్మలమడుగు పట్టణ పరిధిలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.

## బీసీ కార్పొరేషన్‌లో రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి 19 ఇంటర్వ్యూలు

చాపాడు, మేజర్‌న్యూస్ : 2024 - 25 సంవత్సరానికి సంబంధించి చాపాడు మండలంలో ఓబిఎంఎస్ఎస్ ద్వారా బీసీ కార్పొరేషన్‌కు , కాపు కార్పొరేషన్‌కు కాపు కులమునకు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 19వ తేదీన ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు దరఖాస్తుల పరిశీలన చేయబడునని ఎంపీడీవో వీర కిషోర్ తెలిపారు. కావున చాపాడు మండలం నందు ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా లోను కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 19వ తేదీ ఉదయం 10:30 గంటలకు మీ యొక్క దరఖాస్తు పత్రములు మరియు ఒరిజినల్ డాక్యుమెంట్స్ వెంట తీసుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు హాజరు కావలసినదిగా తెలియజేశారు.

## నేడు శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణం

గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ రంగనాథుడు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల వెలసిన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు ఆదివారం శ్రీదేవి భూదేవి శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు పేర్కొన్నారు సర్కిల్ వద్దనున్న శ్రీ రంగనాథ స్వామి కాంప్లెక్స్ మండపంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. శ్రీరస్నత స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం గరుడ వాహన సేవను శ్రీ రంగనాథ స్వామి వారికి నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక శ్రీ రంగనాథ సర్కిల్ పూలంగల సర్కిల్ నందు ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని కయా కర్పూరం సమర్పించారు అనంతరం శ్రీరంగనాథ స్వామి గరుడుడ పై అధిరోహించి పట్టణంలో పర్యటించారు ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆహ్వానించి పూజించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణరాజశర్మ, శశిధర్ శర్మ ,నాగ ఫణింద్ర శర్మ, రాజ సింహేల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే లగిశెట్టి వివేకానందమూర్తి, తోటంశెట్టి జనార్ధన బాబు, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది ఉపాధి సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో మహబూబ్ బీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొని పరిశుభ్రత, పర్యావరణం పై అవగాహనను పెంపొందించే లక్ష్యంలో అందరూ ఐక్యంగా నిలవాలని, వ్యర్థాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన పారవేసే విధానాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం కలసపాడు ఎంపీడీవో ఆఫీసు నుంచి వైయస్సార్ సర్కిల్ వద్దకు అన్ని వీధులలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ను పరిశుభ్రంగా పచ్చదనంతో తీర్చిదిద్దడంలో తమ కృషిని కొనసాగిస్తామని పరిశుభ్రతను కాపాడుతామని మరియు సహజ మరియు సమాజ భాగస్వామ్యాన్ని ప్రేరేపించడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బీ ఈవో పిఆర్‌డి మురళీమోహన్ డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ ఏఎన్ఎంలు ఎం ల్ టీ లు మండలంలోని అన్ని గ్రామ పంచా యతీల ఆశ వర్కర్లు, ఏపీవో శివ శంకర్ రెడ్డి, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈసీ స్వచ్ఛభారత్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూటర్ దొంగలు అరెస్ట్

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : నాలుగు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే జనవరి 29వ తేదీన పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో ద్విచక్ర వాహనం పోయిందని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. శనివారం సీతారామపురం క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులను విచారించి వారి వద్ద నుండి ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులు రవీంద్ర మరియు లాజరయ్య ఇద్దరు బ్రహ్మంగారిమఠం మండలానికి చెందినవారు. వీరు కడప జిల్లాలో పలుచోట్ల బైకు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండారెడ్డి ఏఎస్ఐ మూర్తి హెడ్ కానిస్టేబుల్ దుర్గ మోహన్ రెడ్డి మరియు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## ఎస్ కే ఆర్, ఎస్ కె ఆర్ గవర్నమెంట్ మహిళా కళాశాల బోటనీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎక్స్పరిమెంటల్ లర్నింగ్

డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం




కడప, మేజర్ న్యూస్: జాతీయ విద్యా విధానం 2020 అనుసరించి డిగ్రీ చదివే విద్యార్థులకు ప్రతి సంవత్సరం విద్యతో పాటు ఎక్సురిమెంటల్ లర్నింగ్ అనే అంశం పైన కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలి అనే విషయంపై వారి సిలబస్ లో చేర్చడం జరిగింది. తదనుసారం ఎస్ కే ఆర్ %౦% ఎస్ కే ఆర్ గవర్నమెంట్ మహిళా కళాశాల బోటనీ డిపార్ట్మెంట్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎక్సురిమెంటల్ లర్నింగ్ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదట ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాష విద్యార్థులకు ఈ విధంగా ఎక్సురిమెంటల్ లర్నింగ్ ద్వారా అనుభవాన్ని పొంది తమ జీవితంలో ఉపయోగపడే మొక్కలను తమ ఇండ్ల వద్ద పెంచుకొని నిత్యజీవితంలో ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు.కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు పట్టణవాసులకు ఈ కార్యక్రమం ఎంతో లాభదాయకంగా ఉంటుందని కొంత అనుభవాన్ని సంపాదించుకోవడం ద్వారా తమ జీవితంలో తమకు అవసరమయ్యే ఆకుకూరలను తోటకూరలను వారి ఇంటి పెరటిలో లేదా మిద్దె తోటల ద్వారా తెలుసుకోవచ్చని డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

# వర్షం వస్తే పంటలు పండించలేకపోతున్నాం

- ఉన్నది రెండు ఎకరాలు... రిజిస్ట్రేషన్ పట్టా భూమి - అద్దె భవనంలో జీవనం- ఆర్థికంగా అప్పులు ఊబిలో కూరుకు పోయిన
- పేద రైతు వేమన తిరిపోయి నాయుడు ఆవేదన... - అధికారులు ఆదుకోండి అంటున్న వైనం...




**ఓబులవారిపల్లి మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బికముపల్లి గ్రామానికి చెందిన పేద రైతు రెక్కాడితే గాని డొక్కాడని వేమనతిరిపోయిన నాయుడు ఆవేదన చందుతున్న శనివారం ఆయన మాట్లాడుతూ ఓబులవారిపల్లి మండల శివారి గ్రామం చిట్వేలి మండలంలో రెవెన్యూ పొలం కేఆర్ రెవెన్యూ పొలంలో సర్వేనెంబర్ 51-4 మరియు 51-4/2.3 సర్వే నెంబర్లలో మొత్తం 1బీ51 సెంట్లు భూమి కలదు అదే గ్రామానికి చెందిన కొందరు నా రిజిస్టర్ భూమిలో రోడ్డు వేసి వర్షపు నీరు వచ్చినప్పుడు నా భూమి తగ్గుగా ఉండడంతో నీరు నిల్వ ఉండడం వల్ల పది సంవత్సరాలుగా నేను పంటలు పండించుకోలేక జీవిపురం ఓబులవారిపల్లి రెవిన్యూ పొలాలలో కౌలు రైతులుగా సంవత్సరానికి రైతులకు అద్దె చెల్లించి పంట పొలంలో కౌలుకు పంటలు వేసుకుని చిన్న వరం పాడు క్రాస్ రోడ్డులో అద్దె భవనంలో నివాసం ఉంటున్నానని నా బాధ ఎవరికి చెప్పుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అటు ఇరిగేషన్ వారు ఇటు రెవెన్యూ అధికారులు నన్ను బంతిలా ఆడుకుంటూ నా జీవితాన్ని ఇబ్బందులకు పాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు అంతేకాకుండా కొంత మంది మా గ్రామస్తులే ఇలా నాపై పగలు పెంచుకొని వర్షపు నీరు మా పంట పొలాలు లేక వచ్చేలా మేము పంటలు పండించుకోలేక అప్పులు బాధలు ఊరుకు పోతున్నామని ఆయన వాపోతున్నారు కనీసం అధికారులు చర్యలు తీసుకొని వరుసపు నీరు బయటకు పంపించి మా పొలంలోపంట పంటలు పండించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నా మన్నారు.రైల్వే కోడూరు ఇన్చార్జి కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి నా పరిష్కారానికి మార్గాలు చూపుతారని ఆయన ను కోరుకుంటున్నామన్నారు పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు సమస్యను విన్నవించిన పట్టించుకోలేదని చిట్వేలి మండలంలో బికమ్మపల్లి పంట పొలాల్లో నా భూమి ఉందన్నారు పలుమార్లు చిట్వేలు మండలం తాసిల్దార్ కూడా వినతి పత్రం అందించామని వారు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో నాకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే ఆర్వో శ్రీధర్ మరియు ముక్కా వరలక్ష్మి నా సమస్యను పరిష్కరించి నాకు దారి చూపు తారని వారిని కోరుకుంటూ ఉన్నామన్నారు.



# స్వచ్ఛ దివస్ పై అవగాహన ర్యాలీ



**కలికిరి మేజర్న్యూస్:** స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలికిరి పట్టణంలో శనివారం ఉదయం 11 గంటలకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో భాగంగా కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్ ఎల్లయ్య, ఈ ఓ అశోక్ మరియు టిడిపి నాయకులు రెడ్డి వారి యోగేష్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది సచివా లయ సిబ్బందితో కలిసి పంచాయతీ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులకు యోగేశ్వర్ రెడ్డి హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఇల్లు, మన పరిసరాలు, మన చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఇంటింటికి వెళ్లి చెత్తబుట్టలనుపంపిణీచేసిచెత్తనుసేకరించారు.అనంతరం కలికిరి పట్టణంలోని మదనపల్లి మార్గంలో రోడ్డుపై ఇరువైపులా పేర్కొన్న ఇసుకను చెత్తాచెదారాన్ని పంచాయతీకార్మికులతోతొలగించేకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య సచివాలయ సిబ్బంది పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాల పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- హాజరైన ఛైర్మన్,ప్రముఖులు





**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో అలుమ్నీ మీట్-2025 శనివారం అట్టహాసంగా నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఐబీఎంలో కన్సల్టెంటుగా పనిచేస్తున్న ఏ.షీతల్ మరియు సిఎంఆర్ యూనివర్సిటీ బెంగుళూరుకు చెందిన ప్రొఫెసర్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి హాజరై,తమ విలువైన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.ఈ అలుమ్నీ మీట్లో వివిధ అంతర్జాతీయ,జాతీయ స్థాయి కంపెనీల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు తమ అనుభవాలను వివరించడంతోపాటు,కాలేజీ అందించిన మౌలిక సదుపాయాలు,విద్యా ప్రమాణాలు,ఫ్యాకల్టీ గైడెన్స్ తదితర అంశాలు తమ కెరీర్లో ఎలా ఉపయోగపడినాయో తెలియజేశారు.ముఖ్య అతిథిగా హాజరైన ఏ.షీతల్,తమ ప్రొఫెషనల్ జీవిత అనుభవాలను పంచు కుంటూ,కాలేజీ విద్యార్థులు మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే టెక్నికల్ స్కిల్స్ పెంపొందించుకోవడం,కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పర్చు కోవడం తాజా టెక్నాలజీలను అనుసరించడం ఎంతో అవసరమని సూచిం చారు.డాక్టర్ భాస్కర్ రెడ్డి విద్యార్థులకు ప్రేరణనిచ్చేలా ప్రసంగిస్తూ విశ్వం ఇం జనీరింగ్ కాలేజీ తన విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ,వారిని పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతోందని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.రమణా రెడ్డి పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ,అలుమ్నీ మీట్ కల్పించే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పూర్వ విద్యార్థుల విజయగాథలు ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శిగా నిలవాలన్నారు.కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వం ఇంజనీరింగ్ కళాశాల మీకు రెండో ఇల్లు అని,కళాశాల ఒక కుటుంబం లాంటిదని,మీరు ఎక్కడికి వెళ్ళినా కూడా కళాశాల మీ వెంటే ఉంటుందని,విద్యార్థులేమాబలంఅందరం కలిసి కళాశాలను మరింత అభివృద్ధి చేద్దామని కోరారు.వివిధ విద్యార్థులు మాట్లాడుతూ ఈ అలుమ్నీ మీట్ ద్వారా పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధిలో తమ పాత్రను మరింత బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.కాలేజీ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వస్తామని పలువురు పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐబీఎంకు చెందిన ఏ.శీతల్, సీఎంఆర్యూనివర్సిటీకుచెందినడాక్టర్భాస్కర్రెడ్డి,కళాశాలచైర్మన్ ఎం.ప్రభా కర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,డీన్ అఫ్ అల్యూమిని అఫైర్స్డాక్టర్బి.శంకర్నాయక్,ఉపాధ్యాయులుపూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.